# సూర్య

చిత్తూరు | తిరుపతి

మంగళవారం | 12 మార్చి 2024 | పేజీలు 12


శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల

## దక్షిణ కైలాసవాసి కళ్యాణం



స్వామి, అమ్మవార్ల దక్షిణ కైలాసవాసి కళ్యాణోత్సవ దృశ్యం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**

శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల దక్షిణ కైలాస వాసి కళ్యాణం వేద మంత్రాలతో మంగళ వాయిద్యాలతో దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తిలో సోమస్కందమూర్తి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారు జామున స్వామి అమ్మవార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు .. ఆదివారం రాత్రి పెండ్లి కుమారుడైన పరమేశ్వరుడు గజవహనంపై అమ్మవారు సింహోవాహనంపై కైకాల వారి పెండ్లి మండపం వద్ద కొలువుదిరారు 2లో..

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్

## మహిళా పక్షపాతి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



చెక్కును అందచేస్తున్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్**

పేద మహిళలు సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనించాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామి అన్నారు. కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నాలుగో విడత ఆసరా లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మిగతా 3లో

# తాగునీటి కోసం తప్పని తిప్పలు

పొలాల వెంటపడిన గ్రామస్తులు..

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

ఇంటింటికీ కుళాయిలు వేస్తాం, ప్రతి ఒక్కరికి తాగునీరు అందిస్తాం, ఎక్కడా కూడా నీటి కష్టం లేకుండా చుస్తాం. ఇవీ ముఖ్యమంత్రి నుంచి స్థానిక ప్రజాప్రతినిధులు వరకు చెబుతున్న మాటలు. కానీ వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ఇంకా వేసవి కాలం మ్నొదలు కాకముందే మండల పరిధిలోని నారాయణపురం గ్రామములో తాగేందుకు నీరులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో మారుమూల గ్రామాల నుంటి పట్టణాల వరకు ఇదే పరిస్థితి నెలకొంది.

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్**



ఎన్నిసార్లు అధికారులకు, పాలకులకు ఫిర్యాదు చేసినా మా గోడు ఎవ్వరూ పట్టించుకోవడం లేదని... గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి బోరు చెడిపోయి గత కొద్ది రోజులు కావస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని, తాగునీటి కోసం పోలాల వెంట వెళ్ళాల్సి వస్తోందని నారాయణపురం గ్రామస్తులు వాపోతున్నారు. పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ పంచాయతీలో గ్రామానికి అందించే మోటర్ మరమ్మత్తులకు గుర్రై 20 రోజులు గడుస్తున్నా కనీసం బాగు చేసి గ్రామానికి త్రాగునీరు అందించే ఆలోచన చేయకపోవడం సచివాలయ సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. అధికారుల తీరుపై ప్రజల అవహేళన చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సచివాలయ వ్యవస్థని ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేసింది. అయినా నారాయణపురంలో తాగునీటి సమస్య ఏర్పడి ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే సచివాలయ సిబ్బంది కన్నెత్తి చూడకపోవడంపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. మిగతా 2లో

పలు కీలక నిర్ణయాలు తీసుకున్న

## టీటీడీ పాలకమండలి



మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ భూమన 3లో..

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితిసింగ్

4లో..



## జగన్ ఓడితేనే మన మనుగడ

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సర్పంచుల సంఘం 4లో..




ఎన్నికలకు సంబంధించిన

## హ్యాండ్ బుక్‌ను చదివి అవగాహన చేసుకోవాలి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ షన్మోహన్

**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్**

ఎన్నికలకు గతం లో ఎన్ని సార్లు ఎలక్షన్స్ విధులు నిర్వహించినను మళ్ళీ ఇప్పుడు కొత్తగా ఉంటుందన్నారు. గంగాధర నెల్లూరు నిహోజకవర్గం లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి నియోజకవర్గం పరిధిలోని వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్ అధికారులు సిబ్బంది సమన్వయం చేసుకొని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. మిగతా 3లో

పాలసేకరణ ద్వారా కలిగే ప్రయోజనాలపై

## పాడి రైతులకు అవగాహన కల్పించాలి



**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

**కల్లూరు, మేజర్‌న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బృహత్తర పథకం జగనన్న పాల వెల్లువ అని, అమూల్ సంస్థ అనుబంధంతో పాడి రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించి పాలుకొనుగోలు చేయడం ద్వారా వారికి ఆర్థిక పరిపుష్టి కలిగించడం జరుగుతో ందని,పాడి రైతులకు దీనిపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీ శ సంబంధిత అధికారులను ఆదేశించారు. 2లో..

# నరాలు తెగుతున్న ఉత్కంఠ

### ఆ 5 నియోజక వర్గాలపై వీడని సస్పెన్స్...తేలేది ఎప్పుడో



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టీడీపీ నాయకులకు నరాలు తెగుతున్న ఉత్కంఠ...ఆ 5 నియోజక వర్గాల్లో ఇప్పటికి సస్పె న్స్ వీడలేదు.. జనసేన, టిడిపి ఉమ్మడి పొత్తులో టిడిపి పోటీ చేసే స్థానాలు తొలి జాబితా ఎప్పుడు ప్రకటిస్తారో ఏమో.. చిత్తూరు జిల్లాలో ఐదుగురికి, తిరుపతి జిల్లాలో ఇద్దరికి టిడిపి అభ్యర్థి స్థానాలు ఇస్తూ ప్రకటించారు. చిత్తూరు ఐదు స్థానాల్లో చి త్తూరు టిడిపి అభ్యర్థిగా గురజాల జగన్మోహ న్రా వు, జీడి నెల్లూరు నియోజకవర్గం అభ్యర్థిగా వి.ఎం.థామస్‌ను కొత్తవారిని ప్రకటించారు. కుప్పం, పలమనేరు, నగిరి నియోజకవర్గాల్లో పాత వారే పోటీ చేస్తున్నారు. ఇక తిరుపతి జిల్లాలో గూడూరు పాశం సునీల్ కుమార్ పేరును ప్రకటించారు. సూళ్లూరుపేటలో అనూహ్యంగా నిలబడ్డ విజరుశ్రీని కొత్త అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తి, తిరుపతి, చంద్రగిరి, సత్యవేడు, వెంకటగిరి స్థానాలకు ప్రకటించాల్సి ఉంది. అయితే ఇప్పటికే తామే అభ్యర్థు లమని శ్రీకాళహస్తిలో మాజీ మంత్రి బొజ్జల గోపాలక ష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు. అలాగే వెంకటగిరిలో మాజీ ఎమ్మెల్యే రామకష్ణ నాయుడు ప్రచారం చేస్తున్నారు.తిరుపతి టిడిపి స్థానానికి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు నరసింహ యాదవ్, ఊక విజరు కుమార్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, జేబీ శ్రీనివాస్‌లు పోటీలో ఉన్నారు. ఎవరిని అభ్యర్థిగా మీరు ఎన్నుకుంటారు చెప్పాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సెల్ఫోన్లో మెసేజ్ పంపి మరీ సర్వే చేశారు. అయితే తిరుపతి ఓటర్లు ఎవరికి మెజార్టీ ఇచ్చారో తెలీదు. ఇక్కడ జనసేన, టిడిపి పొత్తులో భాగంగా జనసేనకు కేటాయి ంచాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కోరినట్లు తెలుస్తోంది.జనసేన కు ఈ స్థానం ఇస్తే కొణిదెల నాగబాబు, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కిరణ్ రాయల్ పోటీ పడుతున్నారు. ఈస్థానం ఎవరికి దక్కుతుందో చూడాలి మరి. అలాగే చంద్రగిరి నియోజకవర్గంలో ఇప్పటికే పులివర్తి నాని నియోజకవర్గంలో గడపగడప తిరి గేసారు. పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి కూడా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.చంద్రగిరి నుంచి టిడిపి తరపున పులివర్తి నాని, డాలర్ దివాకర్ రెడ్డి, బడి సుధా యాదవులు ముమ్మరంగా పోటీపడుతున్నారు. మొదటి జాబితాలో పేరు ప్రకటించకపోవడంతో ఈ నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తల్లో ఉత్కంఠత నెలకొంది. సత్యవేడు లోనూ ముగ్గురు తీవ్రంగా పోటీ పడుతున్నారు. వారిలో మాజీ ఎమ్మెల్యే హేమలత కూతురు డాక్టర్ హెలెన్, 2019లో పోటీ చేసి ఓడిపోయిన జెడ్డా రాజశేఖర్, వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలం ఇటీవలే ఎదురు తిరిగి టిడిపి పక్షాన చేరబోతున్నారు.వీరి ముగ్గురు టిడిపి సీటు ఆశిస్తున్నారు. పుంగనూరు నియోజకవర్గంలో టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు చల్లా రామచంద్రారెడ్డి ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు. ఇటీవల బిఎస్‌వైపి పార్టీ స్థాపించిన రామచంద్ర యాదవ్ కూడా పొత్తులో భాగంగా టికెట్ ఆశిస్తున్నారు. పుంగనూరు నియోజకవర్గంలోని టిడిపి శ్రేణుల్లో టెన్షన్ మొదలైంది. పూతలపట్టు నియోజకవర్గంలో ప్రముఖ జర్నలిస్టు డాక్టర్ మురళి మోహన్ ఇప్పటికే ప్రచారంలో మునిగిపోయారు. ఊరు వాడఅంతా తిరిగే చేస్తున్నారు. పూతలపట్టు బహిరంగ సభలోను డాక్టర్ మురళీమోహన్‌ని ఆశీర్వదించాలని స్వయంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అయినా మొదటి జాబితాలో మురళి పేరు రాకపోవడం ఉత్కంఠ నెలకొంది.. ఏదేమైనాప్పటికీ ఈ ఐదుచోట్ల టిడిపి శ్రేణుల్లో, పార్టీ మద్దతు దారుల్లో టెన్షన్ నెలకొంది.

## నా దేశం కోసం నా ఓటు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగము ఆధ్వర్యంలో "మేరా బహలా వోట్ దేశ్ కేలియే" అనే ఓటర్ల అవగాహన కార్యక్రమాలను విభిన్న రూపాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రలోభాలకు లోనవ్వకుండా దేశ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి విద్యార్థులకు ఓటర్ హెల్ప్ లైన్ యాప్ గురించి, ఓటింగ్ జరిగే విధానం గురించి , ఓటరుగా ఎలా నమోదు కావాలి, ఎపిక్ కార్డును ఎలా డౌన్లోడ్ చేసుకోవాలి మొదలగు అంశాలను డిజిటల్ స్క్రీన్ ద్వారా చక్కగా వివరించారు. తర్వాత విద్యార్థుల చేత భారత పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై అఖండ విశ్వాసం కలిగి, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను మరియు స్వేచ్ఛా, న్యాయమైన మరియు శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టుకుంటామని మరియు ప్రతి ఎన్నికలలో నిర్భయంగా మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎలాంటి ప్రేరేపణలకు గురికాకుండా లొంగకుండా నిజాయితీగా, నా దేశ మంచి భవిష్యత్తు కోసం ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సీ ఎన్ లత, డాక్టర్ సుబ్బారావు, మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## క్రమశిక్షణతో
## విద్య అభ్యసిస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చు



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి దేవి అన్నారు. కార్వేటి నగరం బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి సరస్వతీ పూజ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి పాఠశాలకు గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, గత సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ మార్పు సాధించిన వారికి నగదు బహుమతిని అందజేశారు.

## ప్రత్యేక అలంకరణలో కొండమల్లేశ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీకి చెందిన డిఆర్ఎన్ కండ్రిగ గ్రామ సమీపంలో అరుణగిరి క్షేత్రంపై వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం కార్య నిర్వాకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పంచముఖ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు

### గోపాల్ అన్న పాలనరావాలంటే
## సైకిల్ గుర్తుకు ఓటు వేయాలి

**తొట్టంబేడు మేజర్ న్యూస్**

తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ చిట్టత్తూరు గ్రామం కొత్త కండిగ లక్ష్మీపురం గణపతి ఎస్టీ కాలనీ బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటికి మీ బొజ్జల ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపర్ 6 పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తున్న బొజ్జలగోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ వారి కుమార్తె పద్మమ్మ గారు శ్రీకాళహస్తి నియోజకవర్గం అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ఎన్నికల ప్రచారంలో తొట్టంబేడు టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో బొజ్జల బృందం

## కమనీయం శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లు దక్షిణ కైలాస వాసి కళ్యాణం,



. వేకువ జామున వేద పండితులు నిర్ణయించిన శుభ గడియల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అదే సమయంలో అక్కడ చేరిన నూతన వధువరులు వివాహం చేసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం తరపున ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈఓ నాగేశ్వరావులు నూతన వస్త్రాలు, బంగారు తాళి బొట్లు అందజేశారు.

## తాగునీటి కోసం తప్పని తిప్పలు

అయితే ఈ పంచాయతీని మున్సిపాలిటీలో కలపడంతో గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో ఈ పంచాయతీ కూడా ఉండడంతో సచివాలయ సిబ్బంది ఇంటి పన్నులు కొళాయి పనులు వసూలు చేస్తున్నారు. చేస్తున్న తరుణంలో మంచినీళ్లు కూడా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులకు ఉంది. అడిగే వారు లేకపోవడంతో సిబ్బంది సచివాలయానికి ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నేడు ఈ పంచాయతీ పరిధిలో నెలకొంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాలకులు తప్పిస్తుంటే సిబ్బంది వ్యవహారాల శైలితో పాలకులకు ఇబ్బంది పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇకనైనా నారాయణపురం సచివాలయం సిబ్బంది పంచాయతీ ప్రజలకు నీరు అందించే విధంగా మోటార్ మరమ్మత్తులు చేసి ఈ వేసవి కాలంలో త్రాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.



# పాలసేకరణ ద్వారా కలిగే ప్రయోజనాలపై పాడి రైతులకు అవగాహన కల్పించాలి

### నల్లపరెడ్డి పల్లి, చెరువు మందలపల్లి గ్రామాల్లో పాల సేకరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్...- చిన్నగొట్టిగల్లు బిఎంసియును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ

**కల్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బృహత్తర పథకం జగనన్న పాల వెల్లువ అని, అమూల్ సంస్థ అనుబంధంతో పాడి రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించి పాలు కొనుగోలు చేయడం ద్వారా వారికి ఆర్థిక పరిపుష్టి కలిగించడం జరుగుతోందని, పాడి రైతులకు దీనిపై అవగాహన కల్పించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం చిన్న గొట్టిగల్లు మండలం నల పరెడ్డి పల్లి, చెరువు మందలపల్లి గ్రామాల్లో పాల సేకరణను పరిశీలించి, చిన్నగొట్టిగల్లు బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ (బి ఎం సి యు) ను సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ కిం ద పాల సేకరణ ద్వారా కలిగే ప్రయోజనాలను క్షేత్ర స్థాయిలో మహిళా పాడి రైతులకు వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎఎంసియు లలో అమూల్ సంస్థకు పాలను పోయడం ద్వారా కలిగే ప్రయోజనాలను క్షేత్ర స్థాయిలో అందరూ పాల ఉత్పత్తి దారులకు వివరించాలని, ఇందులో ప్రమోటర్స్ కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రైవేట్ డెయిరీలకు పాలు పోయడం ద్వారా ఎంత ఆదాయం వచ్చింది, అమూల్ కు పాలు పోయడం ద్వారా ఎంత ఆదాయం, లాభం వచ్చిందనే తేడాను ప్రయోజనాలను గురించి క్షేత్ర స్థాయిలో అందరు పాల ఉత్పత్తిదారులకు అర్థమయ్యేలా వివరించాలి అని తెలిపారు. ఇప్పటికే ఏఎంసియులకు పాలుపోస్తున్న మహిళా పాడి రైతులు వారి తోటి మహిళా రైతులకు ఈ వివరాలు చెప్పాలన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎంత మంది పాడి రైతులు ఉన్నారు, ఎన్ని లీటర్ల పాలు ఏఎంసియులకు పోస్తున్నారు, లీటర్ కు ఎంత ఆదాయం, లాభం వస్తోంది, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాడి రైతులు వివరిస్తూ ప్రైవేట్ వారు సుమారు రూ. 34 ఆలోపు ఇస్తున్నారని రేటుకు పరిమితి ఉంటుందని తెలుపుతూ, అమూల్ ద్వారా రూ. 34 నుండి రూ. 47 వరకు కూడా అందుతుందని హర్షం వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఆటోమేటెడ్ కలెక్షన్ ద్వారా పాలు క్వాంటిటీ, నాణ్యత, ఫ్యాట్ శాతం, ధర ఆటోమేటిక్‌గా పాలు కలెక్షన్ సమయంలోనే అని సంబంధిత రైతుకు సంక్షిప్త సందేశాలు అందుతున్నాయని, ఇది డైరీ డెవలప్మెంట్ సర్వర్ కు అనుసంధానమై వారికి కూడా సమాచారం వెళ్తుందని, దీని ద్వారా ఎంతో పారదర్శకంగా మధ్యవర్తులు లేకుండా పాడి రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. అధికారులు వివరిస్తూ మొదటి ఫేజ్ కింద మూడు మండలాల్లో 79 ఎఎంసియులు, ఏడు రూట్‌ల ఏర్పాటు జరిగిందనీ, ఫేజ్ 2 కింద 8 రూట్లు 101 ఎఎంసియులు ఏర్పాటుతో చిన్నగొట్టిగల్లు బిఎంసియు పరిధిలో గ్రామాల్లో పాల సేకరణ ప్రారంభమైందని, ఇందులో 49 గ్రామాలకు గాను సుమారు 2064 మంది పాడి రైతులకు లబ్ధిచేకూరనున్నదని, సుమారు 1593 మంది రైతులు చిన్నగొట్టిగల్లు మండలానికి చెందిన వారు కాగా సుమారు 400 మంది ఎర్రవారి పాలెం గ్రామానికి చెందిన వారని తెలిపారు. సభ్యులు ఆటోమేటెడ్ మిల్క్ కలెక్షన్ సెంటర్ నందు పాలు పోయడం నేటి నుంచి ప్రారంభం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారిణి లక్ష్మీ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవి కుమార్, చిన్న గొట్టిగల్లు బిఎంసియూ అమూల్ సంస్థ ప్రోక్యూర్మెంట్ హెడ్ నికుంజ్, ఇంఛార్జి శ్రీకాంత్ ఎంపిడిఓ దేవేంద్ర బాబు, పాడి రైతులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జగనన్న పాల వెల్లువ జిల్లా కో ఆర్డినేటర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి



మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

ఈ సమావేశానికి ఎంపీపీ లతా బాలాజీ అధ్యక్షులు జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నవరత్నాలు భాగంగా డ్వాక్రా సంఘాలకు 4 విడుదలగా వైయస్సార్ ఆసరా పథక నిధులను విడుదల చేశారు. పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేయడానికి బృహత్తర కార్యక్రమాలు చేపట్టారన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకు రుణం సహాయం అందుతుందన్నారు. మండలంలో 2680 మందికి అక్క చెల్లెమ్మలకు వైయస్సార్ చేయూత నాలుగో విడత ఐదు కోట్ల రెండు లక్షల 50వేల రూపాయలు చెక్కును మహిళలకు అందజేశారు. రాను ఎన్నికల్లో తమ కుమార్తె కృపా లక్ష్మి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం అభ్యర్థి కృపా లక్ష్మి పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, వై చైర్మన్ గోపి, కృష్ణ యాదవ్, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు కీలక నిర్ణయాలు తీసుకున్న

## టీటీడీ పాలకమండలి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం టీటీడీ ధర్మకర్తల మండలి పాలకమండలి అధ్యక్షులు చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం ముఖ్య నిర్ణయాలు. స్విమ్స్ ఆసుపత్రిలో 479 నర్స్ పోస్టుల భర్తీకి టీటీడీ ఆమోదం.టీటీడీ విద్యాసంస్థల్లో ఎలాంటి సిపార్సు లేకుండా హాస్టల్ వసతి కల్పించేలా ఏర్పాట్లు.నూతన హాస్టల్ భవన నిర్మాణాలకు పాలకమండలి ఆమోదం.2014 ఏడాదిని కట్ ఆఫ్ ఇయర్ గా పరిగణనలోకి తీసుకొని టీటీడీ పరిధిలో ఉన్న ఉద్యోగులకు కూడా జీఓ వర్తించేలా చేయాలని ప్రభుత్వాన్ని కోరేందుకు తీర్మానం.రూ.1.88 కోట్లతో పిఏసీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు.రూ.1.50 కోట్లతో మిగిలిన ఔటర్ ఫెన్సింగ్ ఏర్పాటకు ఆమోదం.రూ.14 కోట్లతో ఉద్యోగస్తుల వసతి సముదాయాల అభివృద్ధికి ఆమోదం. తిరుపతి గోవింద రాజస్వామి ఆలయంలోని భాస్యకారుల సన్నిధిలోని మకర తోరణానికి, పార్థ సారథి స్వామి., కళ్యాణ వెంకటేశ్వర స్వామి బంగారు అభరణాల బంగారు పూతకు ఆమోదం.టీటీడీ ఐటీ సేవల కోసం టెక్ రీప్లేస్‌మెంట్ కోసం ఐదేళ్ల పాటు నిర్వహణ కోసం రూ.12 కోట్లు నిధులు కేటాయింపు.శ్రీవాణి ట్రస్ట్ ద్వారా టీటీడీ ఆద్వర్యంలో ఉన్న ఆలయాల్లో అభివృద్ధి పనులకు ఆమోదం .ఘాట్ రోడ్డులో మరణించిన పరిచారిక నరసింహ కుటుంబానికి రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేసియా.నో ఫ్లయింగ్ జోన్ గా తిరుమలను ఇచ్చే పరిస్థితి లేదని సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ తేల్చింది. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జేఈవో వీంబ్రహ్మం, పలువురు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ భూమన

## అభినయ్‌కు అండగా ఉంటాం

ఏటిఎన్ఎస్ కళాశాల విద్యార్థుల



మాట్లాడుతున్న నాయకులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తున్న వైసిపి తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో ఆయన విజయానికి అండగా నిలుస్తామని ఏటిఎన్ఎస్ కళాశాల విద్యార్థుల స్పష్టం చేశారు. సోమవారం వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఏటిఎన్ఎస్ డిగ్రీ కళాశాలలో నా మొదటి ఓటు అభినయ్ కే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి యువజన విభాగం నాయకులు పసుపులేటి సురేష్ హాజరై మాట్లాడారు. చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి ఆంధ్రప్రదేశ్లో జగనన్న కృషితో అభివృద్ధి చేస్తున్నారని, తిరుపతి నగరంలో జరిగిన అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. తిరుపతి అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినే రెడ్డికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని చూస్తే కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారన్నారు. పాఠశాలలో చేస్తున్న అభివృద్ధిని చూస్తే నమ్మశక్యంగా లేదని, సీఎం జగన్ కు విద్యార్థులు, తల్లిదండ్రులు రుణపడి ఉంటారన్నారు. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 2024లో భూమన అభినయ్ రెడ్డిను ఎమ్మెల్యేగా గెలుపుకు కృషి చేయాలని కోరారు. విద్యార్థుల కోసం జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు వసతి దీవెన, విద్యా దీవెన, అమ్మ వడి, విద్యా కానుక, గోరుముద్ద, డిజిటల్ ఇంగ్లీష్ లాంటి ఎన్నో సంక్షేమా లను అందించారని తెలిపారు. మరింత అభివృద్ధి సంక్షేమం జరగాలంటే విద్యార్థులు అంతా కూడా అభినయ్ కు అండగా నిలవాలని అభ్యర్థించారు. తిరుపత అభివృద్ధికి కృషి చేస్తున్న అభినయకు విద్యార్థులు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు వినయ్ రాయల్, కిరణ్ రాయల్, వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు, పొన్న విజయ్ భాస్కర్, సాయి చరణ్, ముని, నరేష్ ప్రసన్న, వినోద్ పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి

స్పందనలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి విభాగం నేతలు జాయింట్ కలెక్టర్ కు వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

**తిరుపతిఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్** జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యార్థి విభాగం నేతలు భగత్ రవి, అక్బర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్లో జరి గిన స్పందన కార్యక్రమంలో సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని 130కి పైగా సంక్షేమ హాస్టల్లో ఉన్నాయని, అందులో సుమారు పదివేల మంది విద్యార్థులు ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కానీ వారికి ఇంతవరకు బిల్లులు రాక నాలుగు నెలల నుంచి వార్డెన్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలను పట్టించుకోని వారి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వెల్ఫేర్ అధికారులు సంక్షేమ హాస్టలను పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యా ర్థులు అనేక అవస్థలు పడుతూ చదువును కొనసాగిస్తునరాని, సమస్యలు జిల్లా వెల్ఫేర్ అధికారులు మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మెస్ బిల్లులు బకాయిలు రాక ఏం తినాలో తెలియక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బిల్లులు రాకుండా విద్యార్థులకు ఆహారం ఏ విధంగా అందిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెల్ఫేర్ అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే పేద విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ సమస్యలు పై పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తేజ, శివ నగర నాయకులు శ్రీనివాసులు, బాల, హర్షద్, గణేష్ పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్ నిర్మాణం పనులు ప్రారంభించిన ఎంపీపీ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్)** కార్వేటినగరం మేజర్ పంచాయతీ గొల్ల చెంగమ్మ వీధిలో మండల పరిషత్ నిధులు ఎనిమిది లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డును ఎంపీపీ లతా బాలాజీ భూమి పూజ నిర్వహించి సిమెంట్ రోడ్ నిర్మాణానికి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్వేటినగరం మండలాన్ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి దత్తకు తీసుకొని మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపి స్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, వార్డు సభ్యుల అంబికా, వైఎస్ఆర్సిపి నాయకులు ధన శేఖర్ రాజు ,పయణి రెడ్డి, రాజా ధనజయలు, రవి గ్రామస్తులు పాల్గొన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీపీ



ఏబివైఎం ఏపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా

## చిట్టి బోయిన శంకర్ యాదవ్ నియామకం

నాపై పెట్టిన నమ్మకాన్ని తు.చ తప్పకుండా ఆచరిస్తా... చిట్టి బోయిన శంకర్ యాదవ్

తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :అఖిలభారతీయ యువజన మహాసభ ఏపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా తి రుపతికి చెందిన చిట్టి బోయిన శంకర్ యాదవ్‌ను నియమించారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షులు లాక వెంగళరావు యాదవ్ నుంచి సోమవారం ఉత్త ర్వులు అందాయి. చిట్టి బోయిన శ ంకర్ యాదవ్ గత 15 సం ఎఎలుగా అఖిల భారతీయ యాదవ మహాసభకు సహాయ సహకా రాలు అందించి, యాదవ హక్కుల కోసం పనిచేశారు. జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలోను అనేక యాదవ సమ్యలపై పనిచేస్తూ, సంఘాన్ని పటిష్ట పరుస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా ఆయన యాదవ సంఘ నిర్మా ణాన్ని మరింత పటిష్ట పరచి, విస్తృత పర్చేందుకు సంఘీయుల మధ్య మరింత ఐక్యతను పెంపొందిస్తారని, అఖిల భారతీయ యాదవ మహాసభ అభివృద్ధి కోసం కృషి చేయగలరని దృఢనమ్మకముతో రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగళరావు యా దవ్ నియమించారు. నేటి నుండిఅఖిల భారతీయ యాదవ మహాసభ ఏపీ రాష్ట్ర యువజన పదాన కార్యదర్శిగా చిట్టి బో యిన శంకర్ యాదవ్ కొనసాగుతారని ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘీయులందరికీ అఖిల భారతీయ యాదవ మహాసభ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంగా ఉంచి పదవి ఇచ్చిన లాకా వెం గళరావు యాదవ్ కు సంఘం ప్రతినిధులకు సభ్యులకు యా దవ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘం బలోపేతానికి నిరంతరం పనిచేస్తూ యాదవులు ఎదిగేందుకు నిరంతరం పనిచేస్తానన్నారు.



## ఎన్నికలకు సంబంధించిన హ్యాండ్ బుక్‌ను చదివి అవగాహన చేసుకోవాలి

**వెదురుకుప్పం,మేజర్‌న్యూస్:** ఎన్నికలకు సంబంధించిన హ్యాండ్ బుక్ ను చదివి అవగాహన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.గతం లో ఎన్ని సార్లు ఎలక్షన్స్ విధులు నిర్వహించినను మళ్ళీ ఇప్పుడు కొత్తగా ఉంటుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.సోమవారం జీడీ నెల్లూరు మండలకేంద్రం,తహశీల్దార్ కార్యాలయ సమావేశం హాల్ నందు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్ ఓ. వెంకట శివ తో కలసి 2024 సార్వత్రిక ఎలక్షన్స్‌లో భాగంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గం లో ఎలక్షన్స్ కు సంబంధించి నామినేషన్లు ప్రక్రియ,పోస్టల్ బ్యాలెట్, యం.సి.సి, ఎలక్షన్స్ వ్యయం , ఎస్ ఎస్ టి,ఎఫ్ ఎస్ టి, వి.ఎస్.టి,వివి టి, అకౌంట్స్,ఫిర్యాదులు,రిపోర్ట్స్,రవాణా,పోలింగ్, మేనేజ్మెంట్ వంటి టిమ్స్ లోని అధికారులు సిబ్బంది ఎలక్షన్స్ లో నిర్వహించవలసిన బాధ్యత ల పై నిర్వహించిన సమీక్ష సమావేశములో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతం లో ఎన్ని సార్లు ఎలక్షన్స్ విధులు నిర్వహించినను మళ్ళీ ఇప్పుడు కొత్తగా ఉంటుందన్నారు. గంగాధర నెల్లూరు నిహాజకవర్గం లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి నియోజకవర్గం పరిధిలోని వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్ అధికారులు సిబ్బంది సమన్వయం చేసుకొని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన ఎంటనే మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ (యం సి సి) ఆములలో ఉంటుందన్నారు. ఎన్నికల విభాగంలో మోడల్ కోడ్ అఫ్ కంటాక్ట్ (యం సి సి) చాలా ముఖ్యమైనదన్నారు.జిల్లా కేంద్రం కలెక్టరేట్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.కంట్రోల్ రూమ్ నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి రిపోర్టును ఆర్ ఓ ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ఏ రోజుకు సంబంధించిన రిపోర్ట్స్ ను అదే రోజు పంపించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మౌలిక సదుపాయాలు ఇంటర్నెట్ సౌకర్యం ఉన్నదా లేదానిఏఈఆర్ ఓలు నివేదికను జిల్లా ఎన్నికలు ఎన్నికల అధికారికి పంపిం చాలన్నారు. వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్ కు సంబంధించి వీడియో గ్రాఫి చేయాలన్నారు. ఎలక్షన్ సమయం లో ఎవ్వరికి సెలవులు మంజూరు చేయడం జరగదన్నారు.ఎలక్షన్స్ విధులలో నిర్లక్ష్యం చేసినచో చాలా ఇబ్బందులు పడవలసిస్తుందని తెలి పారు. నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల పరిశీలకులు నియోజకవర్గానికి రావడం జరుగుతుందని, వారు ప్రతి ఒక్క అంశాన్ని క్షుణంగా పరిశీలి స్తుంటారని, అందుకోసం అధికారులందరూ జాగ్రత్తగా బాధ్యతతో వారి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వ హించాలన్నారు. ఎన్నికలు పూర్తి అయినంతవరకు యం సి సి ఆములులలో ఉంటుందన్నారు. మండలాల పరిధిలోయం సి సి కి సంబంధించి యంపీడీఓలు పరిశీలించాలన్నారు.ఎలక్షన్స్ కోడ్ వచ్చినప్పటి నుండి ప్రభుత్వ మరియ ప్రవేటు స్థలలలో రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ముందుగా డిఎస్పీ నుండి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందన్న ఆ సమాచారాన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలి యజేయాలన్నారు.రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ఖర్చును ఆయా పార్టీల అకౌంట్స్ జమచేయాలని,నామినేషన్ వేసిన రోజు నుండి ఖర్చులు అభ్యర్థి ఖాతాలకు జమచేయా లన్నా రు. అకౌంట్స్ టిమ్స్ తప్పని సరిగా ఏ రోజు చేసిన ఖర్చులను ఆరోజే శాడో రిజిస్టర్ నమోదు చేయాలన్నారు.ఎస్ఎస్‌టి మ రియు ఎఫ్ ఎస్ టి టిమ్స్ ప్రతి రోజు జరిగిన సంఘనట కు సంబందించి వివరాలు తో పాటుగా వీడియో గ్రాఫి చేసి పంచనాం నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి, జిల్లా ఎస్పీకి నివేదికను పంపించాలన్నారు. ఎలక్షన్స్ విధులలో ఏది తేలికగా తీసుకోకూడదన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చిన వెంటనే ప్రతి కార్యలయాలలో ప్రభుత్వ అభివృద్ధికి సంబంధించి ఫొటోస్,బ్యానర్లు వెంటనే తొలిగించాలన్నారు. ప్రచార సమయం లో ఎవ్వరైనా ఓటర్ల కు డబ్బులు,ఆర్టికల్స్,మద్యం పంపిణీ చేసే సమయం లో ఎఫ్ ఎస్ టి టిమ్స్ తప్పని సరిగా వీడియో గ్రాఫి చే యా లన్నారు. నియోజకవర్గం పరిధిలోని మం డలాల తహశీల్దార్లు,ఎంపిడిఓ లు ,ఎస్ ఓ లు,యం సి సి,ఎస్ ఎస్ టి,ఎఫ్ ఎస్ టి,విఎస్‌టి,వివిటి, అకౌంట్స్ టిమ్స్ అధికారులు పాల్గొన్నారు

# ఎన్నికల విధులలో అలసత్వం వద్దు

## జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్



మాట్లాడుతున్న కలెక్టర్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్...**గతం లో ఎన్ని సార్లు ఎలక్షన్స్ విధులు నిర్వహించినను మళ్ళీ ఇప్పుడు కొత్తగా ఉంటుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం జీడీ నెల్లూరు మండలకేంద్రం,తహశీల్దార్ కార్యాలయ సమావేశం హాల్ నందు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్ ఓ. వెంకట శివ తో కలసి 2024 సార్వత్రిక ఎలక్షన్స్ లో భాగంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గం లో ఎలక్షన్స్ కు సంబంధించి నామినేషన్లు ప్రక్రియ,పోస్టల్ బ్యాలెట్, యం.సి.సి, ఎలక్షన్స్ వ్యయం , ఎస్ ఎస్ టి,ఎఫ్ ఎస్ టి,వి.ఎస్.టి,వి వి టి, అకౌంట్స్, ఫిర్యాదులు, రిపోర్ట్స్,రవాణా,పోలింగ్, మేనేజ్మెంట్ వంటి టిమ్స్ లోని అధికారులు సిబ్బంది ఎలక్షన్స్ లో నిర్వహించవలసిన బాధ్యత ల పై నిర్వహించిన సమీక్ష సమావేశములో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతం లో ఎన్ని సార్లు ఎలక్షన్స్ విధులు నిర్వహించినను మళ్ళీ ఇప్పుడు కొత్తగా ఉంటుందన్నారు. ఎలక్షన్స్ విధులకు సంబంధించి హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదువుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎలక్షన్స్ విధులు సక్రమంగా నిర్వహించవచ్చునని తెలిపారు.గంగాధర నెల్లూరు నిహాజకవర్గం లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి నియోజకవర్గం పరిధిలోని వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్ అధికారులు సిబ్బంది సమన్వయం చేసుకొని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ఆములలో ఉంటుందన్నారు. ఎన్నికల విభాగంలో మోడల్ కోడ్ అఫ్ కాంటాక్ట్ చాలా ముఖ్యమైనదన్నారు.జిల్లా కేంద్రం కలెక్టరేట్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.కంట్రోల్ రూమ్ నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి రిపోర్టును ఆర్ ఓ ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ప్రతి ఒక్క ఫిర్యాదును పేపర్ పై పెట్టాలన్నారు, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల వ్యవధిలోనే పరిశీలించి వాటికి సంబంధించిన రిపోర్టును జిల్లా ఎన్నికల అధికారికి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ఏ రోజుకు సంబంధించిన రిపోర్ట్స్ ను అదే రోజు పంపించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మౌలిక సదుపాయాలు ఇంటర్నెట్ సౌకర్యం ఉన్నదా లేదాని ఏఈఆర్ ఓ లు నివేదికను జిల్లా ఎన్నికలు ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్ కు సంబంధించి వీడియో గ్రాఫి చేయాలన్నారు. ఎలక్షన్ సమయం లో ఎవ్వరికి సెలవులు మంజూరు చేయడం జరగదన్నారు.ఎలక్షన్స్ విధులలోనిర్లక్ష్యం చేసినచో చాలా ఇబ్బందులు పడవలసిస్తుందని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల పరిశీలకులు నియోజకవర్గానికి రావడం జరుగుతుందని, వారు ప్రతి ఒక్క అంశాన్ని క్షుణంగా పరిశీలిస్తుంటారని, అందుకోసం అధికారుల ందరూ జాగ్రత్తగా బాధ్యతతో వారి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎన్నికలు పూర్తి అయినంతవరకు యం సి సి ఆములులలో ఉంటుందన్నారు. మండలాల పరిధిలోయం సి సి కి సంబంధించి యంపిడీఓలు పరిశీలించాలన్నారు.ఎలక్షన్స్ కోడ్ వచ్చినప్పటి నుండి ప్రభుత్వ ప్రవేటు స్థలలలో రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ముందుగా డిఎస్పీ నుండి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందన్న ఆ సమాచారాన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేయాలన్నారు.రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ఖర్చును ఆ యా పార్టీల అకౌంట్స్ జమ చేయాలని,నామినేషన్ వేసిన రోజు నుండి ఖర్చులు అభ్యర్థి ఖాతాలకు జమచేయాలన్నారు. అకౌంట్స్ టిమ్స్ తప్పని సరిగా ఏ రోజు చేసిన ఖర్చులను ఆరోజే శాడో రిజిస్టర్ నమోదు చేయాలన్నారు.ఎస్ ఎస్ టి ఎఫ్ ఎస్ టి టిమ్స్ ప్రతి రోజు జరిగిన సంఘనట కు సంబందించి వివరాలు తో పాటుగా వీడియో గ్రాఫి చేసి పంచనాం నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి, జిల్లా ఎస్పీకి నివేదికను పంపించాలన్నారు. ఎలక్షన్స్ విధులలో ఏది తేలికగా తీసుకోకూడదన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చిన వెంటనే ప్రతి కార్యలయాలలో ప్రభుత్వ అభివృద్ధికి సంబంధించి ఫొటోస్,బ్యానర్లు వెంటనే తొలిగించాలన్నారు. ప్రచార సమయం లో ఎవ్వరైనా ఓటర్ల కు డబ్బులు, ఆర్టికల్స్ ,మద్యం పంపిణీ చేసే సమయం లో ఎఫ్ ఎస్ టి టిమ్స్ తప్పని సరిగా వీడియో గ్రాఫి చేయాలన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గం పరిధిలోని మండలాల తహశీల్దార్లు,ఎంపిడిఓ లు ,ఎస్ ఓ లు,యం సి సి,ఎస్ ఎస్ టి,ఎఫ్ ఎస్ టి,వి ఎస్ టి,వి వి టి, మరియు అకౌంట్స్ టిమ్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఆవుదేవర నందీశ్వరాలయంలో రుద్రాభిషేకం



భక్తాదులను అశీర్వదిస్తున్న అర్చకులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని చవటకుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ ఆవుదేవర నందీశ్వరాలయంలో సోమవారం రుద్రాభిషేక పూజలు అత్యంత వైభవంగా జరి గాయి. రుద్రాభిషేకానికి చవటకుంట గ్రామానికి చెందిన బండి హిమాల రెడ్డి, పేట గీత కుమారి ఉదయదారులుగా వ్యవహ రి ంచారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చే శారు. రుద్రాభిషేకం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు మహాశివరాత్రి తరువాత మొదటి సోమవారం నందీశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేయడం విశేషంగా భావిస్తున్నారు

## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో ఇండియా క్రికెటర్ నవదీప్



క్రికెటర్ నవదీప్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఇండియా క్రికెటర్ నవదీప్ సైని కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వారికి దక్షిణం గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పట్టణ ప్రముఖులు చెంచు, బాల, చందు పాల్గొన్నారు.

## కార్వేటి నగరంలో ఎన్నికల కవాతు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో శాంతి భద్రతల పర్యవేక్షణ పై ప్రజల అవగాహన కలిగి ఉండాలని పోలీసులు కవాతును నిర్వహించినట్లు నగిరి డిఎస్పి నరసింహమూర్తి తెలిపారు. కార్వేటి నగరంలో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి, ఎంపీడీవో కాంప్లెక్స్ కావాతు నిర్వహించారు. రాబోవు ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు వినోదం కలగనివ్వకుండా సీఐ సత్తిబాబు ఆధ్వర్యంలో స్వశస్త్ర సీమ బల్ ఎస్ ఎస్ బి తో కలిసి ఎస్సై వెంకట కృష్ణ దీపంకర్ బర్మా ఎస్ ఎస్ బి కమాండెంట్ ట్రైన్ ఎ డి.ఎస్.పి ప్రవీణ్ కుమార్ కవాతు నిర్వహించారు.

## పంచలోహ విగ్రహాలు లభ్యం



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:**చిత్తూరు జిల్లా పలమనేరు నియోజ కవర్గం కూర్మాయి వరదరాజ స్వామి ఆలయ భూగర్భ ంలో పంచలోహ విగ్రహాలు లభ్యమయ్యాయి. ఆదివారం సాయంత్రం ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా జరిపిన త్రవ్వకాలలో గర్భాలయం మూలవిరాట్ క్రింది రెండు అడుగుల ఎత్తు గల పురాతన పంచలోహ విగ్రహాలు బయటపడ్డాయి. శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి విగ్రహాలుగా ఆలయ పూజారి గుర్తించారు. విగ్రహాలు ఏ కాలంకు చెందినవో కనుగొనేందుకు ఆర్కియాలజీ అధికారుల సహకారం తీసుకుంటామని ఆలయ యాజమాన్యం పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామస్తులు తండోపతండాలుగా ఆలయం వద్దకుచేరుకొని స్వామివారికి పూజలు చేసి దర్శించుకుంటున్నారు. పూర్తి వివరాలు అధికారుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## సుగుణమ్మను కలిసిన చిత్తూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి



ఎంపీ అభ్యర్థిని సన్మానిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** టిడిపి –జనసేన పార్టీల ఉమ్మ డి చిత్తూరు ఎంపీ అభ్యర్థి డి ప్రసాద రావు సోమవారం తిరుపతి ని యోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మను ఆమె నివాసంలో మర్యాదపూర్వ కలిశారు. ఈ సందర్భంగా సుగుణమ్మ, పార్టీ నాయకులు ఎంపీ అభ్యర్థి ప్రసాదరావుతో కలసి రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు వ్యవహరించాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం చిత్తూరు ఎంపీ అభ్యర్థి ప్రసాదరావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్ష కార్యదర్శులు వట్టికుంట శంకర్ నారాయణ, నైనారు మహేష్ యాదవ్, కార్పొరేటర్ ఆర్ సి ముని కృష్ణ, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, దంపుర్ భాస్కర్ యాదవ్, సూర సుధాకర్ రెడ్డి, హేమంత్ రాయల్, జగన్నాథం, చాణిక్య ప్రతాప్, కరాటి చంద్ర, కుమారమ్మ, రేవతి, నాగరాజు, సుబ్బయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత



కమిషనర్‌కు సమస్యలను తెలుపుతున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**స్పందనలో ప్రజల నుంచి వచ్చే ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఆ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితిసింగ్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాన్ని మేయర్, కమిషనర్ పాల్గొని అర్జీలను స్వీకరించారు. డయల్ యువర్ కమిషనర్ కు 17, స్పందనకు 18 సమస్యలపై ఫిర్యాదులుతో పాటు చంద్రశేఖర్ రెడ్డి కాలనీలోని ఖాళీ స్థలంలో ఆవులు మేపుతున్నారని, వాటి ద్వారా వచ్చే పేడ కాలవలోకి రావడంతో పాములు సంచిరిస్తున్నాయని, ఎల్.ఎస్ నగర్లో కంకర వేసి వదిలేసారని, త్వరగా రోడ్డును పూర్తి చేయించాలని, లీలామహాల్ వద్ద డివైడర్లలో మొక్కలకు నీరు లేక ఎండి పో తున్నాయని, తదితర సమస్యలుపై వచ్చిన ఫిర్యాదులకు మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితిసింగ్ స్పందిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు వెంకట్రామిరెడ్డి, చంద్రశేఖర్, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, వెటర్నరీ ఆఫిసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అడిషనల్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, ఫైర్ అధికారి శ్రీనివాసరావు, మేనేజర్ చిట్టిబాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగన్ ఓడితేనే మన మనుగడ

### ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సర్పంచుల సంఘం



నిరసన తెలపుతున్న సర్పంచ్‌ల సంఘం నాయకులు

**తిరుచానూరు(మేజర్‌న్యూస్) :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించి గట్టిగా బుద్ధి చెప్పాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సర్పంచ్ ల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు పిలుపుని చ్చారు. తిరుపతి కలెక్టరేట్ వద్ద సోమవారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సర్పంచుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ నిరసన కార్యక్రమం చేపట్టి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ మాట తప్పం మడం తిప్పం అని బీరాలు పలికిన సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పంచాయతీ సర్పంచులకు తీవ్ర అన్యాయం చేశారని దుయ్యబట్టారు. సర్పంచులకు గల నిధులు, విధులు, అధికారాలకు తూట్లు పొడిచి ఒక ఉత్సవ విగ్రహం ల తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మమ్మల్ని నమ్ముకున్న 12918 గ్రామాలలోని 3 కోట్ల 50 లక్షలు మంది గ్రామీణ ప్రజలకు న్యాయం చేయలేకపోయామని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జగన్ ఓడితేనే మన మనుగడ అనే నినాదంతో రాజకీయాలకు అతీతంగా జగన్ మోహన్ రెడ్డిని ఓడిస్తామని స్పష్టం చేశారు. 14 ,15 ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మరల్చి సొంత పథకాలకు అవసరాలకు వాడుకుందని దుయ్యబట్టారు. సర్పంచులను తేలిక చేస్తూ వాలంటీర్లను, గ్రామ సచివాలయాలను, గృహసారథు లను, సచివాలయ కన్వీనర్లను ప్రవేశపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యల వల్ల పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని గ్రామాలలోని ప్రజలు కనీస అవసరాలు అయినా త్రాగునీరు రోడ్లు లైట్లు డ్రైన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి రా జేంద్ర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల సంఘం అధ్య క్షురాలు శ్రీమతి వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు , పంచా యతీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి సింగం శెట్టి సుబ్బ రామయ్య, పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి బిరు ప్రతాపరెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మా నాన్న పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వండి

## - చిన్నగొట్టిగల్లు సమస్యలు పరిష్కారం నాన్న గెలుపుతోనే సాధ్యం..
## - టీడీపీ యువనేత పులివర్తి వినీల్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మానాన్న, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వాలని తనయుడు పులివర్తి వినీల్ ప్రాధేయపడ్డారు. సోమవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన చిన్నగొట్టిగల్లు మండలం, రాజువారిపల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. జనసేన, టీడీపీ ఉమ్మడి జాబితాలోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. చిన్నగొట్టిగల్లు మండల సమస్యల పరిష్కారానికి మా నాన్న పులివర్తి నాని చిత్తశుద్ధి కృషి చేస్తారని పులివర్తి వినీల్ తెలిపారు. విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రైతులు సమస్యలు పరిష్కారం కోసం పాటుపడింది తెలుగుదేశం పార్టీనే నని పేర్కొన్నారు. సబ్సిడీ తో వ్యవసాయ పనిముట్లు, ఎరువులు పంపిణీ చేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదికి రైతుకు రూ.20 వేలు అందిస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై జరుగుతున్న దాడులు, అక్రమ అరెస్టులపై పోరాటం చేస్తూ నా తండ్రి పులివర్తి నాని అండగా నిలుస్తున్నారు. ఓటమితో కృంగి పోకుండా గడిచిన 5 ఏళ్లుగా ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉన్నారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇస్తే ఖచ్చితంగా మార్పు తీసుకువస్తారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘం సభ్యులను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

## - డీఆర్డీఏ పీడీ తులసి



స్వయం సహాయక సంఘాల మహిళలకు చెక్కు అందజేస్తున్న చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి.

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** స్వయం సహాయక సంఘ సభ్యులను లక్షాధికారులు చేయాలన్న సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టినట్లు డిఆర్‌డిఏ పిడి తులసి తెలిపారు. సోమవారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ లక్ పతి దీదీ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సచివాలయంలో జరిగిన ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి డిఆర్డిఎపిడితోపాటు పలువురు స్వయం సహాయక సంఘ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాలు ఏర్పాటుతో మహిళల్లో ఆర్థిక సామాజిక పరంగా చైతన్యం వచ్చిందన్నారు.సంఘాల ద్వారా ప్రతి కుటుంబానికి కొంతవరకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులను లక్షాధికారులు చేయాలన్న సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అర్హులైన సంఘ సభ్యులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోగతిని సాధించాలన్నారు. ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు మరి కొంతమందికి ఉపాధిని కల్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వాలు చేపట్టే పథకాల పట్ల సంఘ సభ్యులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు.అప్పుడే ఎంచుకున్న ఉపాధి మార్గాలు సత్ ఫలితాలు ఇస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా లక్ పతి దీదీ కార్యక్రమంలో బాగా జిల్లాలోని1419 స్వయం సహాయ సంఘ సభ్యులకు150.41 కోట్ల రూపాయలను చెక్ రూపంలో అందజేశారు. అలాగే పలు స్వయం సహాయక సంఘంలో స్థిరమైన జీవనోపాదులను ఎంచుకుని ఆర్థికంగా స్థిరపడిన పలువురు సంఘ సభ్యులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్ ఏపీఎంలు సూరి, నాగేశ్వరరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుకన్య, పలువురు స్వయం సహాయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# సుగుణమ్మను కలిసిన చిత్తూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టిడిపి-జనసేన పార్టీల ఉమ్మడి చిత్తూరు ఎంపీ అభ్యర్థి డి ప్రసాదరావు సోమవారం తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మను ఆమె నివాసంలో మర్యాదపూర్వ కలిశారు. ఈ సందర్భంగా సుగుణమ్మ, పార్టీ నాయకులు ఎంపీ అభ్యర్థి ప్రసాదరావుతో కలసి రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు వ్యవహరించాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం చిత్తూరు ఎంపీ అభ్యర్థి ప్రసాదరావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్ష కార్యదర్శులు వట్టికుంట శంకర్ నారాయణ, నైనారు మహేష్ యాదవ్, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, దంపుర్ భాస్కర్ యాదవ్, సూర సుధాకర్ రెడ్డి, హేమంత్ రాయల్, జగన్నాథం, చాణిక్య ప్రతాప్, కరాటి చంద్ర, కుమారమ్మ, రేవతి, నాగరాజు, సుబ్బయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందన సమస్యలు సత్వరమే పరిష్కరించండి

## - అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆరిపుల్ల

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఆరిపుల్ల తెలిపారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 30 ఫిర్యాదులను స్వీకరించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆరిపుల్ల స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా అడిషనల్ ఎస్పీ ఆదేశించారు.ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ అడిషనల్ ఎస్పీ డి.ఎస్పీ బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు.



స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్పీ ఆరిపుల్ల



# ఆచార్య రజిని పదవీకాలం మూడేళ్లు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కుల సజీవులు ఆచార్య ఎన్.రజిని పదవీ కాలాన్ని మూడు సంవత్సరాల కాలం పొడిగించినట్లు ఉపకులపతి ఆచార్య డి భారతి వెల్లడించారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య భారతి మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో వర్సిటీలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలలో, పరిపాలనలో తనదైన శైలిలో, చాకచక్యంతో వర్సిటీని అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం దేశంలోనే నాక్ కమిటీచే ఏ ప్లస్ గ్రేడ్ ను సాధించి దేశస్థాయిలోనే గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలతో పోటీ పడుతూ అక్కడ అన్ని అంశాలలో పరీక్షల నిర్వహణ ఫలితాల విడుదలలో శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఎల్లప్పుడూ ముందు నడిపించడానికి ఆమె కృషి ప్రయత్నం శ్లాగనీయమన్నారు. మహిళా వర్సిటీకి దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము రావడానికి ఇక్కడ గల కారణం వర్సిటీలోని అభివృద్ధి, అకడమీక్, బోధన, పరిశోధన అంశాలే ముఖ్య కారణమన్నారు. వర్సిటీకి ఆమె సేవలు మరికొంత కాలం అవసరమని భావించి ఆమె పదవి కాలాన్ని ఇప్పటినుంచి మరో రెండు సంవత్సరాలు పొడిగించడం జరిగిందన్నారు. ఈ మేరకు పొడిగింపు కాల ఉత్తర్వులను రిజిస్టర్ రజనీకి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు, డీన్లు, ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, పరిశోధకులు, అకాడమిక్ కన్సల్టెంట్లు రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజినీకి శుభాకాంక్షలు తెలిపారు.

# దక్షిణ కైలాస ముక్తిధామం ప్రారంభోత్సవం

## - పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి
## - తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం గురుమూర్తి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీ కైలాస ముక్తిదామం శ్మశాన వాటిక శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తిరుపతి పార్లమెంటు సభ్యులు ఎం గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం సోమవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు మాట్లాడుతూ సాక్షాత్తు పరమశివుడు పుట్టిన శ్రీకాళహస్తిలో హిందువులకు శ్మశాన వాటిక లేకపోవడం బాధాకరం. ఇది కేవలం గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే జరిగింది. లక్ష జనాభా ఉన్న శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు స్మశాన వాటిక లేకపోవడం మన దురదృష్టం. నాలుగు ఫేస్‌లు ఉన్న ఈ ప్రాజెక్టులో మొదటి ఫేసును శ్రీకాళహస్తి ప్రజల ఆశీర్వాదాలతో పూర్తిచేసి నేడు ప్రారంభోత్సవం చేయడం సంతోషకరం. 3 కోట్ల రూపాయలతో దక్షిణ కైలాస ముక్తిధామం మొదటి పేస్ ప్రారంభోత్సవం. ఉచితంగా వైకుంఠ రథాన్ని కూడా శ్రీకాళహస్తి ప్రజలకు అందుబాటులో తీసుకురానున్నాను. నిరుపేద ఇంట్లో ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలు కూడా డబ్బులు ఉండవు వారందరిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేశాను. శ్రీకాళహస్తి పట్టణంలో దక్షిణ కైలాస ముక్తిధామం ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ ముందుగా మొదటి ఫేస్‌లో భాగంగా ఎలక్ట్రికల్ బర్నింగ్ బిల్డింగ్‌ను ప్రారంభోత్సవం చేశారు. అలాగే పేదలు ఎవరు చనిపోయిన వారికి ఉచితంగా వైకుంఠ రథాలను పంపనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాక్షాత్తు పరమశివుడు పుట్టిన శ్రీకాళహస్తిలో హిందువులకు స్మశానవాటిక లేకపోవడం చాలా బాధాకరమని అందుకే 2019 ఎన్నికల్లో గెలవగానే శివయ్య ఆశీర్వాదాలు శ్రీకాళహస్తి ప్రజల ఆశీర్వాదాలతో మొదటగా హిందూస్ పెసలు వాటిక పనులను మొదలు పెట్టినామని తెలిపారు. అన్ని అనుకున్నట్లు జరిగి ఉంటే



నేడు మూడు ఫేసులు పూర్తయ్యాయని, కానీ కరోనా వలన రెండు సంవత్సరాలు పనులు జరగకపోవడంతో నేడు ఇచ్చిన మాట ప్రకారం మొదటి పేస్ 3 కోట్ల రూపాయలతో పూర్తి చేసామని తెలిపారు. 30 సంవత్సరాలు శ్రీకాళహస్తి ప్రజలు బజ్జల కుటుంబానికి అధికారమిస్తే వారు వారి ఆస్తులను పెంచుకున్నారే తప్ప శ్రీకాళహస్తి ప్రజల బాధలను ఏనాడు పట్టించుకోలేదని కానీ శ్రీకాళహస్తి ప్రజల బిక్షతో గెలిచిన నేను గెలిచినప్పటి నుంచి శ్రీకాళహస్తి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వారి కుటుంబ సభ్యుల్లో ఒక్కడిగా ఉన్నానని గుర్తు చేశారు. మీ అందరి ఆశీర్వాదాలు వాళ్ళని శ్రీకాళహస్తిలో ఎన్నో అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం చుట్టామని అందులో శివం టు శివం రోడ్డు, స్వర్ణముఖి సుందరీకరణ, చెక్ డ్యామ్, అలాగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను కూడా అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం నాలుగు మాడవీధుల్లో అయోధ్య వలె లైట్లు ఏర్పాటు చేశామని, అలాగే అండర్ గ్రౌండ్ కరెంటును కూడా తీసుకొచ్చిన ఘనత మనదే అని అన్నారు. కరోనా సమయంలో కూడా నా ప్రాణాల సైతం ఫణంగా పెట్టి మీ అందరికీ సేవ చేశారని మీ అందరి ఆశీర్వాదాలు ఎల్లవేళలా మాపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, జనార్దన్ రావు పవర్, గుమ్మడి బాలకృష్ణయ్య, ఉన్నం వాసు నాయుడు, నాని,మధుసూదన్ రావు, వడ్ల తంగాల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి,ఉప్పు కృష్ణయ్య, పసల సుమతి, కంఠ ఉదయ్ కుమార్, రాము గుప్తా,హరి, కొండు గారి కృష్ణ, జయా శ్యామ్,చింతామణి పాండు, మున్నా,భాస్కర్, ఉత్తరాజి శరవణ,కోళ్లూరు హరినాయుడు, పెరుమాళ్, టైలర్ శీను, శ్రీవారి సురేష్, ఫజల్, రత్నం రెడ్డి, మధు రెడ్డి, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కొన్నలి రమేష్, సుబ్బారెడ్డి, పటాన్ ఫరీద్, బాబు,కిరణ్, పసల కృష్ణయ్య, నంద, ముని రెడ్డి, శరవణ, గయాజ్, శివ కుమార్ యాదవ్, దాము రెడ్డి, ఎల్ఐసి చంద్ర, అస్లాం, యుగంధర్ రెడ్డి, అప్పిని సుధాకర్, రఘు రెడ్డి, మ్యాగీ క్లారా, ఋషేంద్రమని, ప్రమీలమ్మ ,ధనలక్ష్మి ,కొల్లూరు జయ, గోవింద్ రెడ్డి, శరవణ, చందమామల కోటయ్య, అల్లయ్య, శివారెడ్డి, లక్కమనేని కృష్ణ, వాగు వేడు వాసు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన యువత



**కుప్పం, మేజర్‌న్యూస్:** టిఎన్ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో టిడిపి నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జి పీ.ఎస్ మునిరత్నం సమక్షంలో 50 మంది యువత సోమవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో సుమారు 50 మంది యువతకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు తోనే యువతకు భవిష్యత్తు ఉంటుందని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాప్ కుమార్, సత్యేంద్ర శేఖర్, గోపీనాథ్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మునియప్ప, శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి భక్తులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో 300 మంది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 8 నుండి 10 వతేదీ వరకు భక్తులకు సేవలందించారు. 8న శివరాత్రి రోజున ఆలయానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు క్యూలైన్లలో తాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు పంపిణి చేశారు. క్యూలైన్లలో భక్తుల రద్దీ నియంత్రణకు తమ వంతు సహాయం అందించారు. స్వామి అమ్మవార్ల రథోత్సవం, తెప్పోత్సవం, కళ్యానోత్సవాలలో కూడా పాల్గొని సేవలందించారు. ఈ సేవాకార్యక్రమాన్ని జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు పర్యవేక్షించగా యూత్ చైర్మన్ ఎస్ కె. అజారుద్దీన్, లీడర్లు మహేంద్ర, విద్యాసాగర్, స్కౌట్ మాస్టర్లు ధనుష్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, గైడ్ కెప్టెన్లు సులోచన, పద్మావతి, నిర్మల, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని మాకు ఇప్పించండి

### – స్పందనలో జిల్లా కలెక్టర్‌కు బత్తలవల్లం దళితుల వినతి



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బత్తలవల్లం గ్రామ దళితులకు చెందిన కే మునిచంద్రశేఖర్,బి వెంకటసుబ్బయ్య, పులి బేబమ్మలు, తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందన కార్యక్రమంలో భూ సమస్యపై వినతిపత్రం సమర్పించారు. బత్తలవల్లం గ్రామ పంచాయతీ, చెదులపాకం రెవెన్యూ గ్రామ సర్వే నెంబర్ 2/1, 4/1,5/2,3/2,6/1 లోని 3.74ఎకరాలు భూమిని ఓ సంస్థ ఆక్రమించుకుని, కట్టడాలు చేపట్టిందని, దీనిపై గత 20 సంవత్సరాలనుండి పోరాడుతున్నమని, గత ప్రభుత్వంలో మీకోసం కార్యక్రమం ద్వారా కూడా విన్నవించినప్పటికి న్యాయం జరగలేదని తెలిపారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నందు టీపీటీ 20240311549 కంప్లైంట్ నమోదు చేయడం జరిగిందని అర్జీదారులు తెలిపారు. దీనిపై స్పందించిన డిఆర్ఓ,సూళ్లూరుపేట ఆర్డిఓకు, వరదయ్యపాలెం తహసీల్దార్‌కు 10-5-2024 తేది లోపల సుమారు 60రోజులలో సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు.

## రామాలయ నిర్మాణానికి వితరణ



విరాళ దాతలను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మేపల్లి పంచాయతీ దేవళం పేట గ్రామంలో రామాలయ పునర్నిర్మాణానికి జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుశాల కిషన్ చంద్ 25 వేల రూపాయలు విరాళంగా సోమవారం అందించారు. ఈ సందర్భంగా కిషన్ చంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తుని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం థామస్ ను, కిషన్ చంద్ ను ఆలయ కార్యనిర్వాహకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్, ఆలయ ధర్మకర్త సుకుమార్, నిర్వాహకులు మన స్వామి, గోపిశెట్టిలు పాల్గొన్నారు.

## నీటి కుంటలో పడి వ్యక్తి మృతి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** నీటి కుంటలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఉన్నాయి. పెనుమూరులో పలు వ్యాపార దుకాణాల వద్ద హమాలీగా పని చేస్తున్నావు మూగ వ్యక్తి మండలంలోని కామ చిన్నయ్య పల్లి పంచాయతీ పరిధిలోని కే గొల్లపల్లి గ్రామంలో గత 15 ఏళ్లుగా ఓ కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే ప్రతిరోజు లాగే ఈ మూగ వ్యక్తి ఉదయం ఆరు గంటలకే లేచి గొల్లపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న దేవుని కుంట వద్ద స్నానం చేసేవాడు. ఇదే క్రమంలో సోమవారం కూడా నీటి కుంట వద్ద స్నానం చేసి బట్టలు ఉతుకుతూ ఉండగా ఫిట్స్, (మృక్ష వ్యాధి) రావడంతో కుంటలో పడిపోయాడని అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడని తెలిపారు. దీంతో స్థానికులు నీటి కుంటలో పడి మృతి చెందిన మూగ వ్యక్తి మృతదేహాన్ని వెలికి తీసి దహన సంస్కారాలు చేశారు.



## టూరిజం ట్రావెల్ మేనేజ్మెంట్ కోర్సులకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ వారి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్‌లో ఎంబీఏ, బిబిఏ కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి నరేష్ తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యంత ఆధునాతన సాంకేతిక ప్రమాణాలతో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ టీచర్ల చే విద్యా బోధన అందిస్తూ అభ్యర్థుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను టూరిజం ట్రావెల్ మేనేజ్మెంట్ లోని ఎంబీఏ, బీబీఏ కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాలు కాల పరిమితి కలిగిన ఎంబీఏ, కోర్సుకు ఏదైనా డిగ్రీ అర్హతతో పాటు 50% మార్కులు సాధించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 45% మార్కులు వచ్చినవారు అర్హులని తెలిపారు. అలాగే మూడు సంవత్సరాల కాల పరిమితి గల బీబీఏ కోర్సుకు ఇంటర్మీడియట్‌లో 50% మార్కులు సాధించిన వారు అర్హులన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 40% మార్కులు సాధించి ఉండాలని తెలిపారు. ఇందులో చేరిన అభ్యర్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి 2 లక్షల 50 వేలు ఆదాయం ఉన్నవారు అర్హులన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి జవహర్లాల్ యూనివర్సిటీ డిగ్రీ ప్రధాన చేస్తుందని తెలిపారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలకు తమ వెబ్సైట్ ద్వారా జూన్ 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9966462786, 9490787854ను సంప్రదించాలని తెలిపారు. సమావేశంలో సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అభిలాష్ పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమం, ప్రజాశ్రేయస్సు కావాలంటే కోలా ఆనంద్‌ని ఎమ్మెల్యేగా చేయండి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ సూచనలుతో శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని మండలంలోని తంగేళ్లపాళ్యం పంచాయతీలో మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య ఆధ్వర్యంలో బీజేపీ నేతలతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఆనంద్ ఎమ్మెల్యేగా గెలుపు కోరుతూ ఇంటింటికీ వెళ్ళి నరేంద్రమోదీ సంక్షేమ పథకాల కరపత్రాలు, కాలెండర్లు పంపిణీ చేస్తూ ప్రచారం జరుగుతోంది. "కేంద్రానికి నరేంద్రమోదీ కోసం – శ్రీకాళహస్తికి కోలా ఆనంద్" కోసం "కమలం గుర్తుకే ఓటు" వేయడం వలన డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పడి శ్రీకాళహస్తి నియోజకవర్గం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కారు వలన శ్రీకాళహస్తి దేశంలోనే అభివృద్ధి, సంక్షేమం, ప్రజాశ్రేయస్సులలో అగ్రగామిగా ఏర్పడుతుందని అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేదం కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు కందాటి మునిరాజ, కేతినేని బాలాజీ నాయుడు, ఓబీసీమోర్చా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపాలెం రవి అచ్చారి, కిషాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కందాటి సుబ్బరామిరెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చొక్కాని రవిచంద్ర, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు పుచ్చకాయల రమేష్, మండల యువ మోర్చా అధ్యక్షులు సింగమాల కుమార్, ప్రధాన కార్యదర్శి సురా బిందుకుమార్, కాశీ రాజనాల, సాంబయ్యపాలెం లోకేష్‌రెడ్డి, నంద్ర విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల విద్యాశాఖ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మండల విద్యాశాఖాధికారిణి-2 అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులకు మెమొంటోలు అందజేశారు. మండల విద్యాశాఖ అధికారిణి ఆర్సి తిరుమలని దుశ్యాలవతో సన్మానించారు. విద్యాభివృద్ధి గురించి, పిల్లల్లో చైతన్యం పెంపొందించడం గురించి, మహిళల యొక్క ఔన్నత్యాన్ని గురించి ఈ కార్యక్రమంలో సవివరంగా అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని చారాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గల మహిళా ఉపాధ్యాయులను దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ అంతర్జాతీయ మహి ళా దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం మార్చి 8న జరు పుతారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గు ర్తింపు నిస్తోందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 2022 మార్చి 8న జరుపుకున్న అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగు లకు తెలంగాణ సర్కారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక సెలవు ప్రకటించింది. కేంద్ర సాంస్కృతిక శాఖ మహిళలకు భారత పురావస్తు విభాగం పరిధిలో ఉండే అన్ని ప్రాచీన కట్టడాలను ఈ రోజున ఉచితంగా సందర్శించే అవకాశాన్ని కల్పిస్తోందని ఆవిడ అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు నరసింహులు, సహదేవయ్య, సుబ్రమణ్యం, శివకుమార్, రామకృష్ణ, మహిళా ఉపాధ్యాయులు రాజేశ్వరి జయశ్రీ, వీణావాణి, విజయకుమారి, వెంకటరత్నమ్మ, వరలక్ష్మి, నీలవేణి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఉప్పరపాలెంలో తాగునీటికి కటకట..

### - అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం..



**మంగళం, మేజర్‌న్యూస్:** తిరుపతి ఉప్పరపాలెంలో తాగునీరు లేక గత పది రోజులుగా స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు. తాగునీటి సమస్యపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోతున్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న ఉప్పరపాలెం ను కార్పొరేషన్‌లో విలీనం చేసినప్పటికీ అధికారులు ఏటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు అన్నారు. ఉప్పరపాలెంలో ఉన్న మోటారు రిపేరు కావడంతో తాగునీరు కోసం ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు గ్రామస్తులే డబ్బులు చెల్లించి వాటర్ ట్యాంక్‌ను తోలుకుంటున్నామని చెప్పారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ స్పందించి ఉప్పరపాలెం ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు

**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద ఉప్పరపల్లె పీహెచ్సీలో పీఎం మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వైద్యాధికారి డాక్టర్ బాలాజీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 28 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వేసవిలో వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రమ్మ, ఆంజనేయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## పార్టీలు, కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేస్తున్న నాగభూషణం రెడ్డి

**సోమల, మేజర్‌న్యూస్:** పార్టీలు, కుల, మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీటీసీ, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పొదలగుంటపల్లె పంచాయతీలో ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి అందజేసిన లబ్దిని వివరిస్తూ ప్రచురించిన సంక్షేమ కరపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను నేరుగా ఇంటి వద్దకే వలంటీర్ల ద్వారా అందజేశామన్నారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగనన్నను మరొక్కసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ వైఎస్సార్ సీపీ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అఖండమైన మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరాం, సచివాలయ కన్వీనర్ సిద్దయ్య, వైకాపా నేతలు పాపయ్య, ఉప్పరోళ్ల మణీ, చంగల్రాయుడు, నాగేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు పూజ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కెకెవీ పురం, సొరకాయలపలెం సచివాలయ పరిధిలో ప్రభుత్వ, తుడా ఉమ్మడి నిధులతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం మండల నాయకులతో కలిసి చెవిరెడ్డి ధ్యానేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కేకేపురం సొరకాయల పాలెం సచివాలయ పరిధిలో 32 పనులు గాను మూడు కోట్ల 9 లక్షలు నిధులను ఖర్చు చేసినట్లు వివరించారు. స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రభుత్వ, తుడా నిధులతో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపారని స్పష్టం చేశారు. ప్రతి పంచాయతీ, ప్రతి గ్రామంలో తుడా నిధులతో సిసి రోడ్లు, ఆర్వో ప్లాంట్లు, సమావేశ మందిరాలు, కర్మ క్రియ భవనాలను ఏర్పాటు చేసిన ఘనత మన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి దక్కిందన్నారు. మండల ప్రజలు చంద్రగిరి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణి భాను కుమార్ రెడ్డి, మండల ఇన్చార్జ్ సుధాకర్ రెడ్డి, మండల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ రజక సాధికార సమితి కమిటీ ఏర్పాటు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు తిరుపతి నగర రజిక సాధికారక సమితి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం తిరుపతి నియోజక వర్గ సుగుణమ్మ నివాసంలో రజక సాధికారక సమితి కమిటీకి సభ్యులకు నియామక పత్రాల ను అందజేశారు. రజిక సాధికారిక సమితి అధ్యక్షులుగా పీర్ల వెంకటముని తోపాటు ఐదుగురు ఉపాధ్యక్షులుగా, ఒక జనరల్ సెక్రెటరీ, నలుగురు ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఏడుగురు సెక్రటరీలు, ముగ్గురును అధికార ప్రతినిధులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు వట్టికుంట శంకర్నారాయణ, నైనర్ మహేష్ యాదవ్, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, దంపూరు భాస్కర్ యాదవ్, ఊట్ల సురేంద్ర నాయుడు, రుద్రకోటి సదాశివం, జగన్నాథం, అశోక్, చాణిక్య ప్రతాప్, కరాటే చంద్ర, మేడికుర్తి విశ్వనాథం జిల్లా నగర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారపు సంతలో అభిషేక పండుగ

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయితీ బీసీ కాలనీలో వద్ద వెలసిన బేతేలు షారోన్ చర్చ్ 20వ అభిషేక పండుగ సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ అభిషేక పండుగ ను యెహోవా యీరే టెంపుల్ వ్యవస్థాపకులు నంద్యాల నుంచి పేగులు జాషువా, చెన్నై చెందిన థామస్ చాకో, మాట్లాడుతూ దేవుని యొక్క వాక్యాలను వివరించారు. దేవుని యొక్క కీర్తిని వివరించి దేవుని మహిమలను వివరించారు. రోజులకు స్వస్థతకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అభిషేక పండుగలో పాల్గొన్న వారందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆశీర్వాదం, మోసెస్ బాలన్, బాబు, వివిధ ప్రాంతాల నుంచి విశ్వాసకులు పాస్టర్లు పాల్గొన్నారు. పండుగలో పాల్గొన్న వారందరికీ అన్నదాన కార్యక్రమం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.



# ఆగమశాస్త్రంలో జాతీయ సదస్సు ప్రారంభం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పాంచరాత్రాగమే పద్మ సంహిత అనే అంశంపై ఆగమశాస్త్రంలో జాతీయ సదస్సు సోమవారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని రామారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటకలోని మేలకోటలో ఉన్న సెల్వ నారాయణ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు ఆచార్యులు ఎస్ నరసరాజ బట్టర్ హాజరై సంస్కృతి వర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. శ్రీపాంచరాత్రాగంలో పాద్మ సంహిత గొప్పతనాన్ని వివరించారు. ప్రాముఖ్యమైన ఆగమశాస్త్ర విశ్లేషణం చేశారు. అనంతరం విశిష్టాధితులు తెలంగాణ రాష్ట్రంలోని ఎస్.ఆర్.బి.ఎన్.ఆర్ మహావిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డా.కోదండరామ ఆచార్యుల మాట్లాడుతూ ఆగమ శాస్త్రం ప్రత్యేకించి స్వామి వారి దేవాలయాది సంస్కృతిని చక్కా వర్ణించిన శాస్త్రమని, ఆగం శాస్త్రజ్ఞానం ద్వారా అందరూ కూడా ఆధ్యాత్మిక తత్వాలను చక్కగా తెలుసుకోవచ్చన్నారు. సారస్వత అతిథులు విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ఆచార్యులు తట్టా విజయ రాఘవాచార్యులు మాట్లాడుతూ ఆగమ శాస్త్రంలో దేవాలయ సంస్కృతి, ఉత్సవ పూజనం మొదలైన పూజా విశేషాలు అన్నీ కూడా చాలా చక్కగా వర్ణించబడ్డాయని, ఆగమశాస్త్ర జ్ఞానం ద్వారా ఆధ్యాత్మిక ధ్యానం సులభంగా పొందవచ్చుఅని చెప్పారు. వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆగమ శాస్త్రంలో అనేక విషయాలు, సంస్కృతి నిక్షిప్తమై ఉన్నాయని వివరించారు. ప్రత్యేకించి ఆలయ సంస్కృతి అనేటువంటిది ప్రాచీన భారతీయ ఆర్కిటెక్చర్ ఏదైతే ఉందో దానికి నిదర్శమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం దర్శన సంకాయ ప్రముఖులు ప్రొ.విష్ణుభట్టాచార్యులు మాట్లాడుతూ ఆగమ శాస్త్ర మహత్యం ఏదైతే ఉందో దాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభాసంచాలకులుగా ఆగమ శాస్త్ర ఆచార్యులు డాక్టర్ పి.టి.జి రంగ రామానుజాచార్యులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి లేని ఆంక్షలు అంబేద్కర్ విగ్రహానికి మాత్రం ఎలా వర్తిస్తుంది?

**- మాల మహానాడు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు దళిత రత్న డాక్టర్ యమల**

**కుప్పం, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కించపరుస్తూ దళితుల మనోభావాలను దెబ్బతీస్తున్న చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్‌ల విధానాలను నిరసిద్దామంటూ మాల మహానాడు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు దళిత రత్న డాక్టర్ యమల సుదర్శన్ పిలుపునిచ్చారు. కుప్పం పట్టణంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ పరిధిలోని రామకుప్పం మండల కేంద్రం శివాజీ నగర్ నందు మాల మహానాడు ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపనపై ఏర్పడిన వివాదంపై ఆయన స్పందించారు. శివాజీ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం విషయంలో అనుకోని ఘటనల వల్ల పోలీసులు అత్యుత్సాహం చూపుతూ 144 సెక్షన్ అమలు చేయడం బాధాకరమన్నారు. అంబేద్కర్ విగ్రహం పక్కనే ప్రముఖ స్వతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేశారని, ఆయన విగ్రహానికి లేని ఆంక్షలు అంబేద్కర్ విగ్రహానికి మాత్రం ఎలా వర్తిస్తుందనీ ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహానికి ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య కొనసాగుతున్న నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్ లు రామకుప్పం మండల కేంద్రంలో మరొక్క అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహాలను వీధికొక్కటి ఏర్పాటు చేయాలి అంటూనే స్థానికంగా ఉన్న సమస్యను పరిష్కరించకపోగా మరొక విగ్రహాన్ని ఏర్పాటు చేయడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించడమేనని మండిపడ్డారు. కావున అధికార పార్టీ నాయకులు వెంటనే స్పందించి రామకుప్పం శివాజీ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సమస్యను పరిష్కరించకుండా మరొక విగ్రహ ఏర్పాటుకు అధికార పార్టీ నాయకులు పూనుకుంటే వాటిని దళిత సభ్యులు, అంబేద్కర్ వాదులు నిరసిస్తామంటూ తెలియజేశారు. రేపు జరగబోయే నూతన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును దళిత సభ్యులు, అంబేద్కర్ అభిమానులు నల్లటి గుడ్డ ధరించి నిరసన వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మాల మహానాడు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రామకుప్పం శివాజీ నగర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు విషయమై చోటు చేసుకున్న వివాదంపై రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కుప్పం శాసనసభ్యులు స్పందించడం జరిగిందన్నారు. గతంలో ఆయన కుప్పం పర్యటనలో భాగంగా శివాజీ నగర్ కు చేరుకుని ఇక్కడి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పై ఆంక్షలు విధించడం అంటే స్వయంగా అంబేద్కర్ ను అవమానించినట్టేనని, తాను 2024లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులైన వెంటనే శివాజీ నగర్ నందు చోటుచేసుకున్న వివాదానికి ముగింపు పలుకుతూ తాను కుప్పం పర్యటనలో భాగంగా మొట్టమొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తానని చెప్పినట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు గుండా మనోహర్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు కందస్వామి, కార్యదర్శి కళైసెల్వం, చిత్తూరు జిల్లా ప్రచార కార్యదర్శి విజయ్ కుమార్, ఎంఆర్పిఎస్ నాయకులు మునస్వామి, దళిత నాయకులు అజిత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఆశీస్సులతో మీ ముందుకు వచ్చా-కృపా లక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న కృపా లక్ష్మి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో మీ ముందుకు వచ్చానని తప్పకుండా ఆశీర్వదించాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డిప్యూటీ సీఎం కుమార్తె కృపా లక్ష్మి కోరారు. సోమవారం మండల కేంద్రమైన వెదురుకుప్పంలోని వెలుగు కార్యాలయంలో వైయస్సార్ నాలుగవ విడత ఆసరా కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తన తండ్రి నారాయణస్వామి గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి ఎనలేని సేవలు అందించారని, అటువంటి విధానాలనే కొనసాగించి అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులైన శాసనసభ, పార్లమెంట్ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు అనంతరం డిప్యూటీ సీఎం నారాయణ స్వామి మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తనను ఆదరించిన ప్రజలను హృదయములో పెట్టుకుని ఉన్నానని వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన చెప్పారు. తనను ఆదరించిన విధంగానే తన కుమార్తెను జీడీ నెల్లూరు నియోజకవర్గంలో ఆదరించి వైసీపీ అభ్యర్థిగా గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం వైఎస్ఆర్ చేయూత చెక్కును డిప్యూటీ సీఎం నారాయణస్వామి, కృపా లక్ష్మి సంయుక్తంగా అందజేశారు కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, జడ్పిటిసి చలం పాలెం సుకుమార్, గృహ సారుదుల మండల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభరెడ్డి, ఏపిఎం కవిత, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఓటరు దరఖాస్తుల పరిష్కారం

**- ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డా. జె అరుణ**



అధికారులకు సూచనలు ఇస్తున్న ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డా. జె అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఓటరు దరఖాస్తులను పరిష్కరించాలని ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. ఓటరు దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం అంశాలపై బిఎల్ఓలతో సోమవారం నగరపాలక కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఆర్ఓ, కమిషనర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల పరిధిలో పెండింగ్లో ఉన్న ఫారం 6, 7, 8, 8ఎ దరఖాస్తులను సత్వరం పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల ఆమోదం, తిరస్కరణకు సంబంధించి అనుబంధ డాక్యుమెంట్లను కచ్చితంగా పొందుపరచాలని మొత్తం దరఖాస్తులు, సంబంధిత ధృవపత్రాలను ఒకటిగా ఫైల్ చేయాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరబాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. తప్పులు లేని తుది ఓటర్ల జాబితా తయారీ కోసం జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. సూపర్వైజర్ ఆఫీసర్లు వారి పరిధిలోని బిఎల్వోలను సమన్వయం చేసుకొని దరఖాస్తుల ప్రక్రియ సక్రమంగా, సవ్యంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, సూపర్వైజర్ అధికారులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి, అమ్మవార్ల కళ్యాణం





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సకల దేవతలు, యక్ష, కిన్నెర, కింపురుషులు, సప్త ఋషులు, ముని పుంగవులు, భక్తుల సమక్షంలో వేద పండితులు, వేద మంత్రాలతో మంగళ వాయిద్యాలతో దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తిలో సోమస్కందమూర్తి శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవారి కళ్యాణోత్సవం కన్నుల పండువుగా జరిగింది. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారు జామున స్వామి అమ్మవార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి పెండ్లి కుమారుడైన పరమేశ్వరుడు గజవహనంపై అమ్మవారు సింహవాహనంపై కైకాల వారి పెండ్లి మండపం వద్ద కొలువు దిరారు. సోమవారం తెల్లవారు జామున వేద పండితులు నిర్ణయించిన శుభ గడియల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అదే సమయంలో అక్కడ చేరిన నూతన వదువరులు వివాహం చేసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం తరపున ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈఓ నాగేశ్వరావులు నూతన వస్త్రాలు, బంగారు తాళి బొట్లు అందజేశారు.

# రుయా ఆసుపత్రిని సందర్శించిన వైద్య విద్యా సంచాలకులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్ వి వైద్య కళాశాల, రుయా ఆసుపత్రిను డైరెక్టర్ ఆఫ్ వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరసింహన్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ స్వాగతం పలుకారు. అనంతరం ఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియంలో చెవి ముక్కు, నాలుక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వినకడి దినం ముగింపు సమావేశాలు సందర్భంగా ఎగ్జిబిషన్ ని ప్రదర్శించారు. వినికిడి సమగ్రీలు, కరపత్రాలు, సందర్శనార్థం అవగాహనకు మొట్టమొదటిసారిగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దీనిని వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరసింహమ్ ప్రారంభించారు. అనంతరం సామాజిక వైద్య వైద్య విభాగంలో ఆగస్టు నెలలో జరగబోవు ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్, ఇండియన్ సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్, వారి మూడు రోజుల కాన్ఫరెన్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వైద్య కళాశాల రుయా హాస్పిటల్ వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి, వైద్య కళాశాల అభివృద్ధికి అందరి తోడ్పాటు అందించాలని, పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రతి వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల, రుయా ఆస్పత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, పి జి.వైద్య విద్యార్థులు, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.



# రోజా కుటుంబ పాలనతో ప్రజలు తిరుగుబాటు

**- మా పయనం జగనన్నతోనే...**
**కానీ రోజా మాకొద్దు : నింద్ర మండలం వైసీపీ నాయకులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగిరి నియోజకవర్గంలో మంత్రి రోజా కుటుంబ పాలనతో ప్రజలు తిరుగుబాటుకు సిద్ధమయ్యారని, ఈసారి రోజాకు టిక్కెట్ ఇస్తే ఓటమి తప్పదని, కానీ తామంతా జగనన్న వైపే ఉన్నామని, రోజా మాకు వద్దని వైసిపి జిల్లా కార్యదర్శి నింద్ర మండలం మురళి స్పష్టం చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగిరి నియోజకవర్గంలో రోజా కుటుంబ పాలనతో ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. 2012 నుంచి రాజశేఖర్ రెడ్డి మరణానంతరం రమంతా వైసిపిలోనే కొనసాగుతున్నామని చెప్పారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేసిన తమకు అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి రోజా పంచాయతీ మండలంలో అభివృద్ధిని అడ్డుకుంటున్న రోజా వద్దు జగనన్న ముద్దు అని స్పష్టం చేశారు. ఇది నా వక్ర మాటే కాదని, నగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ మాట ఇదేనని తెలిపారు. నేడు రోజాతో ఉన్న వాళ్ళందరూ అధికారం వచ్చిన తర్వాత వచ్చారని, మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన అందర్నీ రోజా దూరం చేసుకున్నారన్నారు. నింద్ర మండలం నెట్టేరు గ్రామంలో తమకు ప్రజలకు కనీసం సర్పంచ్ కూడా సమాచారం లేకుండా సచివాలయాన్ని ప్రారంభోత్సవం చేశారన్నారు. దీంతో వైసిపి నాయకులతో పాటు ఆయా మండలాల ప్రజలు కూడా మంత్రి రోజాను చీదరించుకుంటున్నా రన్నారు. దీన్నిబట్టి చూస్తేనే క్షేత్రస్థాయి పార్టీ క్యాడర్ పట్ల మంత్రి రోజాకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో తెలుస్తోందన్నారు. మంత్రి రోజాకు నగిరి టికెట్ ఇస్తే ప్రజలు ఓడించడం ఖాయమని, ఇక అధిష్టానం నిర్ణయం తీసుకోవాలన్నారు. నగిరిలో రోజా వద్దు- జగనే ముద్దు అనే నినాదంతో ప్రజలు ఉన్నారని, ఈ మేరకు అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరంధామయ్య యాదవ్, జయచంద్ర రెడ్డి, తులసిరామిరెడ్డి, మునీంద్ర రాయల్, వాసుదేవ రెడ్డి, పాల్గొన్నారు.

# మీ కుటుంబానికి మంచి జరిగుంటేనే నాకు ఓటు వేయండి

**- పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ**



**వి.కోట, మేజర్‌న్యూస్:** మీ కుటుంబానికి మంచిది జరిగి ఉంటేనే నాకు ఓటు వేయాలని పలమనేరు నియోజకవర్గంలో రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు ఎంపీ అభ్యర్థి రెడ్డప్పను మా ఇద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రి చేయాలని పలమనేరు ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ కోరారు. మండలంలోని పాముగానుపల్లి గ్రామపంచాయతీలో ఈరోజు జరిగిన టువంటి ఆత్మీయ సమావేశంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి కుటుంబా నికి నేరుగా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన డి.బి.టి ద్వారా ఎక్కడ లంచాలకి తావు లేకుండా నేరుగా పథకాలకు అర్హత అయిన మీకు మీ ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ అయ్యాయన్నారు. గత ప్రభుత్వాల్లో జన్మభూమి కమిటీలు అని ఆ గ్రామంలో జన్మభూమి కమిటీ నెంబరు ఎవరికి చెప్పితే వాళ్లకే ఇండ్లు కానీ పెన్షన్ కానీ ఇతరత్రా చేరేవి అని తెలుగుదేశం ఎద్దేవా చేశారు.ఎన్నికలు దగ్గర ఉండడంతో తెదేపా నాయకులు వచ్చి మీకు కేజీ బంగారు ఇస్తాం, మీకు అది చేస్తాం ఇది చేస్తాం ఊసరవెల్లి మాటలు చెపుతారు ఆ మాటలన్నీ నమ్మొద్దు అని సమావేశానికి ఉద్దేశించి ప్రసంగించారు. పాముగాను పల్లి గ్రామపంచాయతీకి ఇప్పటివరకు జగన్ సీఎం అయిన తర్వాత అన్ని పథకాలు అభివృద్ధి కలుపుకుంటే 33 కోట్లు ఒక పాముగాను పల్లి గ్రామపంచాయతీకి మాత్రమే అభివృద్ధికి ఖర్చు పెట్టామని ఆనంద వ్యక్తం చేశారు.గత తెదేపా ప్రభుత్వంలో 5 సంవత్సరాలకు గాను 3 కోట్లు కూడా అభివృద్ధికి,ఖర్చు పెట్టలేదని మిగిలిన 30 కోట్లు ఎవరు తిన్నారు. తెలుగుదేశం తమ్ముళ్లు మెక్కేసారని మండిపడ్డాడు. పాముగానపల్లి గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నుండి సుమారుగా 20 కుటుంబాలు వైకాపాలో చేరారు. చేరినవారు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల్లో భాగంగా ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు తెలుగుదేశం నుండి వైకాపా పార్టీలో చేరుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. తెదేపా నుండి పైకాపాలు చేరిన వ్యక్తులు కృష్ణప్ప, ఇనాయతుల్లా, ఆనందప్ప,ఖలీల్ సాహెబ్, హరీష్ రెడ్డి, కృష్ణప్ప, శ్రీనివాసులు గౌడ, రమేష్, బాలాజీ పలు వురు తెలుగుదేశం పార్టీ నాయకులు వైకాపాలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. చేరినవారు.ఈ కార్యక్రమంలో పాముగానపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పిఎన్.నాగరాజు, ఎంపిపి కె.యువరాజు, మండల కన్వీ నర్ బాలగురునాథ్, సీనియర్ నాయకులు గౌస్,వైస్ ఎంపిపిలు లక్ష్మణరెడ్డి, తమిమ్‌ఖాన్, సింగల్ విండో చైర్మన్ శ్రీరాములురెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూల నాగ రాజు, పంచాయతీ కన్వీనర్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణరెడ్డి, రమణారెడ్డి, ఉదయ రెడ్డి సోము, భాషా సాబ్, ఎన్‌విజి టీం సభ్యులు, మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరుమలకు ఆర్టీసీ బస్సులను తిరిగి పునరుద్ధరించండి

# - కలెక్టర్ స్పందనలో శ్రీవారి భక్తుడు ఓరేపల్లి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కొవిడ్ – 19 ప్రభావంతో తిరుమలకి వస్తున్న బస్సు సర్వీస్ యధా ప్రకారం తిరిగి పంపాలని శ్రీవారి భక్తుడు ఓరేపల్లి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన కలెక్టరేట్లో స్పందన కార్యక్రమానికి హాజరై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూళ్లూరుపేట, వాకాడు, గూడూరు, వెంకటగిరి, రాపూరు, నెల్లూరు, కావాలి బస్సు డిపోల నుండి తిరుమలకు వెళ్లే బస్సు సర్వీసులు అక్కడి నుండి శ్రీవారి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సుల ద్వారా తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకుని వెళ్లే వారని అయితే కోవిడ్ సమయంలో ఆయా ప్రాంతాల నుండి తిరుమలకి రావాల్సిన బస్ సర్వీసులను ఆర్టిసి అధికారులు ఆపివేయడం దీంతో ఆయా ప్రాంతాల నుండి శ్రీవారి భక్తులు ప్రజలు తిరుమలకు రావాలంటే చాలా కష్టాలు పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు సంబంధిత అధికారులు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాల ఆర్.టి.సి.డిపోల నుండి తిరుమలకు సప్తగిరి ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీస్‌లను పునఃప్రారంభించాలని కలెక్టర్ను వినతి పత్రం ద్వారా కోరారు. దీనిపై తిరుపతి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ త్వరలో ఆర్టీసీ బస్సులు ఆయా ప్రాంతాల డిపోల నుండి తిరుమల కు వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా త్వరలో సంబంధిత అధికారులు స్పందించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి భక్తుడు ఓరేపల్లి వెంకటేశ్వర్లు తోపాటు శ్రీవారి భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## శ్రీవారి సేవలో తరకరత్న సతీమణి అలేఖ్య రెడ్డి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని తరకరత్న సతీమణి అలేఖ్య రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



## శ్రీవారి సేవలో చెస్ క్రీడాకారిణి ద్రోణవల్లి హారిక

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని చెస్ క్రీడాకారిణి ద్రోణవల్లి హారిక దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



## రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వైస్ చైర్మన్‌గా సాల్మన్ రాజు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ గా కనపర్తి సాల్మన్ రాజు ను నియమించినట్లు కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శివశంకర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రకటించి సాల్మన్ రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం సాల్మన్ రాజు మాట్లాడుతూ తనకు రాష్ట్ర వైస్ చైర్మన్గా బాధితులు అప్పగించిన క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఇమ్రాన్ ప్రతాప్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు సి.రాజు, వై సుబ్రహ్మణ్యం, ఎం వెంకటరామయ్య పాల్గొన్నారు.

## మాదిగలకు సీట్లు కేటాయింపులో సమన్వయం పాటించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** 2024లో రానున్న ఎన్నికల నేపథ్యంలో మాదిగల జనాభా ప్రాతిపదికన సమన్యాయం పాటిస్తూ సీట్లు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కన్వీనర్ గిరిధర్ అన్ని రాజకీయ పార్టీల ను డిమాండ్ చేశారు. సోమ వారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్ల చరిత్రలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను ఓటు బ్యాంకుగా వినియోగించుకుని అధికారం చేపట్టారే తప్ప వారి రాజకీయ ఎదుగుదలకు ఏ పార్టీ తోడ్పడలేదన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో మాదిగలను గుర్తించి సీట్లు కేటాయింపుతో రాజకీయ ఎదుగుదలకు బాటలు వేయాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగలను విస్మరించిన పార్టీలను రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఓట్లు మావి సీట్లు మీవా అనే ధోరణి వ్యవహరిస్తున్న రాజకీయ పార్టీలు రాబోయే ఎన్నికల్లో చల్లదని హెచ్చరించారు. ఎన్నికల లోపల మాదిగల రాజకీయ సీట్లు కేటాయింపులను పట్టించుకోకపోతే మాదిగలంతా ఐక్యతతో ఉద్యమిస్తూ తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యవేదిక నాయకులు శివయ్య, సుబ్బయ్య, గంగాధర్, మురళి, ప్రశాంతి, కృష్ణ, వాలముని, రాజు, వినోద్ కుమార్ పాల్గొన్నారు.



# సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు రావాలి

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించటానికి వేదికగా ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహిస్తూ ఉంటారు. అలాంటి సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరు కావలసిన అవసరముంది. అయితే మండల స్థాయి అధికారులు జనరల్ బాడీ మీటింగ్ కు రాకపోవడంతో ప్రజా ప్రతినిధులు తమ పరిధిలోని సమస్యలను చెప్పుకోవటానికి వీలుకాక నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. దీంతో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులే హాజరుకావాలని,లేదంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశ నిర్వహణకు ముందుగానే అన్ని శాఖల అధికారులకు సమాచారం అందించారు. అయినప్పటికీ కొన్ని శాఖల అధికారులు గైరు హాజరు కావటం సమస్యలు వినిపించిన ప్రజాప్రతినిధులకు జవాబులు చెప్పటానికి మండల స్థాయి అధికారులు లేకపోవడం అందర్నీ నిరాశపరిచింది. ముందుగా వ్యవసాయ శాఖతో సర్వసభ్య సమావేశం ప్రారంభమైనది. మండల వ్యవసాయ శాఖ అధికారిణి స్రవంతి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించే సేవలను వివరించారు.ఇ క్రాప్ బుకింగ్ ఆవశ్యకతను తెలిపారు. ప్రభుత్వం అందించే రైతు భరోసా, ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారులు, మార్కండేయ నాయుడు, జయవేలు మనబడి నాడు నేడు పథకం ద్వారా సాధించిన ప్రగతిని తెలిపారు. అదే వేదంగా ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న విద్యా కానుక జగనన్న గోరుముద్ద విద్యా దీవెన అమ్మబడి పథకాలకు సంబంధించిన వివరాలను సభ ముందుంచారు. శిశు మహిళా సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేసే పౌష్టికాహార వివరాలను అంగన్వాడీ పర్య వేక్షకులు సభలో వినిపించారు. శ్రీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేసే పనులను ఏపీఓ హంస వేణి తెలిపారు. అదేవిధంగా వెలుగు ద్వారా మండలంలో అందిస్తున్న వివరాలను గురించి సిసి చెప్పారు. ఆర్టీసీ సంస్థ ప్రతినిధిగా మార్పరీరి ఈశ్వర్ నాయుడు హాజరై తగునన్ని బస్సులు లేకపోవడంతో గతంలో ప్రజాప్రతినిధులు కోరిన విధంగా సర్వీసులు నడపలేకపోయాం అంటూ వివరణ ఇచ్చారు. కొత్త బస్సులు రాగానే అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న వివరాలను వసతి గృహం సంక్షేమ అధికారి నాయక్ సభకు తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి సునీల్ కుమార్ మండలంలోని రైతులకు ఆయిల్ ఫామ్స్ పెంచుకునేందుకు వున్న రాయితీలను వివరించారు. పంచాయతీ విస్తరణాధికారిణి




దేవకి మాట్లాడుతూ పంచాయతీలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. కొన్ని శాఖలకు సంబంధించి మండల స్థాయి అధికారులు రాకపోవడంతో తాము గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకుని వచ్చినా వాటికి పరిష్కార మార్గాలు లేక పోవటంతో సభ ఒకింత అసహనం వ్యక్తం చేసింది. తాసిల్దారు ఉషారాణి మాట్లాడుతూ మండలంలో అర్హులైన అందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేశామని ఇంకా కొంతమందికి మంజూరు కావలసినవి ఉన్నాయని తెలిపారు ప్రస్తుతానికి ఎన్నికలకు సంబంధించిన విషయాలపై సిబ్బంది నిమగ్నమై ఉన్నారని తెలిపారు.ఎంపీడీవో ప్రత్యూష మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధిలో పాలుపంచు కోవాలని కోరారు. జడ్పిటిసి ఢిల్లీ రాణి, భాను కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో వేసవి సందర్భంగా ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని చెప్పారు. అధికారుల పరస్పర సహకారంతోనే మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దగలమన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఎదురవుతున్న సమస్యలు చర్చించడానికి చక్కటి వేదికైనా మండల సమావేశానికి కొంతమంది అధికారులు రాకపోవడం బాధాకరమన్నారు.సింగిల్ విండో అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు భరోసా కల్పించి, జవాబుదారితనంగా నిలవాల్సిన అధికారులు గైరు హాజరు కావడం మంచి పద్ధతి కాదని చెప్పారు.సంవత్సరం ముందు మంజూరైన ఇంటి పట్టాలను ఇంక కొంతమందికి అందించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మండలం ఒక కుటుంబం లాంటిదని ఇందులో అందరూ కలిసి శ్రమిస్తే కానీ ఉత్తమ ఫలితాలు రావని తెలిపారు. ఇకమీదట అన్ని శాఖల మండల స్థాయి అధికారులు మాత్రమే మండల సర్వసభ్య సమావేశానికి రావాలని అది కూడా వారి శాఖకు సంబంధించిన పూర్తి వివరాలు తీసుకొని వచ్చి ప్రజాప్రతినిధులకు కావలసిన వివరాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ లావణ్య ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి మునీంద్ర బాబు జ్ఞానమ్మ మంజుల కృష్ణవేణి ఎద్దుల రాజేష్ సర్పంచులు హిమాల్ రెడ్డి, మురగయ్య, శ్రావ్య వేణుగోపాల్ నాయుడు, భారతీ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మేము సిద్ధం మీరు సిద్ధమా

### – సిద్ధం సభలో వైసీపీ సమన్వయకర్త విజయానంద రెడ్డి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల ఎంపీపీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మేము సిద్ధం మీరు సిద్ధమా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి సమన్వయకర్త విజయానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు గుడిపాల కనివిని ఎరుగని రీతిలో గుడిపాల చరిత్రలో నిలిచిపోయే విధంగా కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు అక్క చెల్లెమ్మల చూసి చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బిడ్డ తల్లి కడుపులో గర్భం ఏర్పడినప్పుడే ఆ బిడ్డ యోగక్షేమాల గురించి ఆ తల్లి యోగక్షమాల గురించి ఆలోచించి గొప్ప నాయకుడే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆయన తెలిపారు .బాలింత తల్లికి సంపూర్ణమైన పోషక ఆహారాల అందించి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండాలని ఆ బిడ్డ పుట్టిన తర్వాత తన పాఠశాలకు, వెళ్లే పుస్తకాలు కానీ యూనిఫాంలో కానీ తన ధరించే ,షూలు ప్రతి ఒక్కటి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన వైసిపి ప్రభుత్వం అని ఆయన ప్రజలకు తెలిపారు. అవ్వ తాతల ముఖాల్లో చిరునవ్వు చూడడం కోసం ప్రతి నెల ఒకటవ తేదీ ఫిషన్లో కార్యక్రమాన్ని వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్యలోపు మహిళలకు ప్రతి ప్రతి ఏటా 18 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. వికలాంగులకు ఎటువంటి సహాయాలు అందక వికలాంగుల కోసం ప్రతి నెల 5000 రూపాయల పింఛను కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ద్వారా ప్రతి రైతు తన వేసే పంట పండించడం ద్వారా నష్టపోయిన రైతులకు నష్టం చేకూర్చిన ప్రభుత్వం మన జగన్ ప్రభుత్వం అని స్పష్టం చేశారు .రైతులకు అందుబాటులో ఉండే విధంగా సచివాలయాల పక్కనే వైబికి కట్టించి రైతులకు సహాయ సహకారాలు అందించడం ద్వారా రైతు వ్యవసాయాన్ని అవలంబిస్తున్నట్లు తెలిపారు .రాష్ట్రానికి రైతు వెన్నెముక లాగా గ్రహించి రైతులకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని తెలిపారు. ప్రతి పేదవాడు సంపూర్ణ ఆరోగ్యం కోసం గ్రామాల ద్వారా ప్రతి ఇంటి ఇంటికి ఆరోగ్యం గురించి పరీక్షించి తగు చర్యలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఆ ఆలోచన మన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనని ప్రజలకు గుర్తు చేశారు. మీకు సంక్షేమ పథకాల ద్వారా న్యాయం జరిగి ఉంటే మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీ అయినా సైకిల్ ట్యూబ్ లో గాలి పోవాలా ,సైకిల్ మూలపడేయాలని ఆయన కోరారు .సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుతుంది, చంద్రబాబు ఏమో రాష్ట్రాన్ని



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ సమన్వయకర్త విజయనందరెడ్డి

శ్రీలంకగా మారుతుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలను ఆర్థికంగా ఎదుగుతుంటే జగన్ ప్రభుత్వం చేస్తుంటే అదే శ్రీలంక ప్రభుత్వమ ఎద్దేవా చేస్తాడు. అదే చంద్రబాబు నేను అభివృద్ధి చేస్తా ఒక స్విజర్లాండ్ గా మారుస్తా అంటే మీరు ఎవరు నమ్మకండి, మళ్ళీ మీరు ఓటు వేసి చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడు ప్రతి పేదవాడగానే మిగిలిపోతాడు ధనికుడు గానే ఉంటాడు. అందుకే ప్రజలారా ఒక్కసారి ఆలోచన చేసి సంక్షేమం కావాలా అని ఆలోచించి మళ్లీ జగన్ ప్రభుత్వాన్ని కావాలని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. సంపద ఏ విధంగా సృష్టించాలా దాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలా స్పష్టంగా తెలిసిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. విజయానంద రెడ్డి అనే నేను రైతు బిడ్డ నేను రాజకీయాల్లో అధికారంలోకి రాగకుండానే ప్రజల సంక్షేమం కోసం ప్రజల అవసరాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించే ప్రజలకు సేవ చేయాలని ద్రుడ సంకల్పంతో రాజకీయంలోకి రావడంతో నా వినయాన్ని మిర్చి నా సేవా దృక్పథాన్ని చూసి మన జగన్మోహన్‌రెడ్డి చిత్తూరు సమన్వయకర్తగా అవకాశా న్ని కల్పించారు. మీకు సేవ చేసే భాగ్యం మీ ద్వారా కల్పించాలని ఈ సభ ముఖంగా కోరుకున్నట్లు తెలిపారు. మన చిత్తూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విజయానంద రెడ్డి మన అందరి వాడు మనలో ఒక నాయకుడు లేదా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన మన వైసీపీ అభ్యర్థి విజయానంద రెడ్డి అఖండ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ రజనీకాంత్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్ మధు రెడ్డి మధుసూదన్ రాయల్ శ్రీధర్ రెడ్డి కలయరసి ఎంపీటీసీ హరిప్రసాద్ మండల కన్వీనర్ సాయి మండల యూత్ ప్రెసిడెంట్ సింబు కొత్తపల్లి సాయి మాజీ సర్పంచ్ రెడ్డప్ప, ఏపీఎం సుధారాణి, వెలుగు సీసీలు లోకనాథ్ రెడ్డి ,హేమచంద్ర రెడ్డి ,సంఘమిత్ర సంఘం సభ్యులు ,వైసీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సై జ్ఞాపకార్థం పరీక్ష సమాగ్రి వితరణ

11సీటీఆర్35

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆమినిగుంటకు చెందిన విశ్రాంత యస్.ఐ.రేగంటి నరసింహులు 19వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు రేగంటి రవికుమార్, దేవానంద్ ఆధ్వర్యంలో పరికిదొన ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి (అట్ట, జామిట్రి బాక్స్, లాంగ్ స్కేల్, పెన్నులు) పంపిణి చేశారు. 8,9 విద్యార్థులకు కూడా వివిధ బహుమతులు అందించారు. దాతలు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు చదువులు మీద దృష్టి పెట్టి రాబోయే పరీక్షలు ప్రతి ఒక్కరూ ఉన్నతి శ్రేణి లో ఉత్తీర్ణత సాదించాలని, తద్వారా పాఠశాల ఉపాధ్యాయులకు, మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, పేద విద్యార్థులకు చదువులకు సంబంధించి, శ్రీ రమాబాయి మహిళా సంఘం తరపున చేయూత నిస్తామని తెలిపారు, పాఠశాల ఇంచార్జి రవీంద్ర మాట్లాడుతూ దాతలు పరికిదొన పాఠశాల ఎన్నుకోవడం సంతోష దాయకం అని, వారి నాన్న పేరు మీద 19 సంవత్సరాల నుండి చదువులకు సహాయ సహకారాలు అందివ్వడం మంచి సంప్రదాయం అని, విద్యార్థులు కూడా బాల్యదశ నుండి సేవా కార్యక్రమాలు అలవరుచుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు యోగ్ నిఖిల్ నంద్, పాఠశాల హెడ్ మాస్టర్ (ఇంచార్జి) రవీంద్ర, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఆనందబాబు, నాగరాజ, ఫర్జానా బీ, కవిత, కల్పన, రెడ్డెప్ప, విజయ మోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఆన్ కాల్ డ్రైవర్లుగా అవకాశం

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలోని ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి, మంగళం, అలిపిరి డిపోలలో ఆన్ కాల్ డ్రైవర్లు (రోజువారి వేతనం) గా విధులు నిర్వహించడానికి ఆసక్తి కలిగిన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి తిమ్మాడి చెంగల్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొంది 18 నెలలు పూర్తయి ఉన్నవారందరూ అర్హులని అన్నారు. ఆసక్తి కల డ్రైవర్లు తమ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని తిరుపతి,అలిపిరి, మంగళం డిపో మేనేజర్లను,లేదా జిల్లా ప్రజా సమాచార అధికారి ఎం.పార్థసారథిని సంప్రదించాలని కోరారు. ఇందులో ప్రజా రవాణా వాహనాలను నడిపిన అనుభవం కలవారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ(ఫోన్ నెంబర్ 9959225670), అలిపిరి డిపో మేనేజర్ హరిబాబు (9959225671), మంగళం డిపో మేనేజర్ భాస్కర్ (7893723453) లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలిగా పంచవటి జ్యోతి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కెకెవీ పురం గ్రామానికి చెందిన పంచవటి జ్యోతి తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షురాలు గా బుధవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమెను మండల ఇన్చార్జి నల్లందల సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముని కుమారుడు ద్యానేష్ రెడ్డి, ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి జడ్పిటిసి ఢిల్లీ రాణి భాను కుమార్ రెడ్డిలు పుష్పగుచ్చం అందించి దుశాల్వతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో కష్టానికి గుర్తింపు ఉంటుందని ఆమె చెప్పారు. వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులుగా నియమించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి వైఎస్ఆర్సిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## నేడు వైకాపా 14వ ఆవిర్భావ దినోత్సవం

**సోమల, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగాధరం రాయల్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున మండలంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైకాపా సీనియర్,జూనియర్ నేతలు, జేసీఎస్ మండల,గ్రామ కన్వీనర్లు,గృహసారథులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సంస్కృతి వర్సిటీలో అవధాన కార్యక్రమం ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాల యంలో సోమవారం అవదాన సంఘం-2 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహస్రావధాని మేడసాని మోహన్ విచ్చేసి అవధాన వైశిష్ట్యాన్ని తెలియజేశారు. ప్రత్యేకించి అవధాన ప్రక్రియ అనేది చాలా క్లిష్టమైన ప్రక్రియ అని అటువంటి ప్రక్రియలో ఎటువంటి మెలకువలు నేర్చుకోవాలి, ఈ అవధాన సంఘం ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి కూడా వారి జ్ఞానాన్ని, జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి ఈ అవధాన సంఘంలో పాల్గొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ సంపదానంద మిశ్ర ఋషి హుడ్ యూనివర్సిటీ హర్యానా సెంటర్ ఫర్ హ్యూమన్ సైన్స్ డైరెక్టర్ మాట్లాడుతూ అవధాన సంఘం 2 ద్వారా అవగాహన కల్పించాలని ఉద్దేశంతో తిరుపతిలో నిరూపిస్తున్నామని చెప్పారు. డీన్ స్కూల్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ముఖ్యులు ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ విచ్చేసి అవధాన సంఘం మహత్వాన్ని వివరించారు. అనంతరం విశిష్ట అతిథులు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ మాట్లాడుతూ అవగాహన సంఘం ద్వారా విద్యార్థుల్లో ఉన్నటువంటి జ్ఞానశక్తిని వర్ధిల్లుతుందని తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమం సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్సార్ కృష్ణమూర్తి మాట్లాడుతూ అవధాన సంఘం ద్వారా మంచి జ్ఞానపటిమను, జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రొ.సచ్చిదానంద మూర్తి, అడిషనల్ కోఆర్డినేటర్స్ డా.వైష్ణవి, డా.ఆర్. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

**భారతీయ విజ్ఞాన పరంపర సదస్సు...**

భారతీయ విజ్ఞాన పరంపర అనే అంశంపై సోమవారం రాష్ట్రీయ సదస్సు డిపార్ట్మెంట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ పబ్లికేషన్ ద్వారా నిర్వహించారు. ప్రత్యేకించి భారతీయ జ్ఞాన పరంపర ఏదైతే ఉందో దాంట్లో ఉన్న మహత్వాన్ని విద్యార్థులకు, ఆధునిక తరానికి తెలియజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇందులో ప్రత్యేకంగా వేదాలు, ఆ ఇండియన్ ఫిలాసఫీ, ఆస్ట్రాలజీ, హెల్త్ ఆర్కిటెక్చర్, వేదిక్ మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, లైఫ్ సైన్సెస్ ఇన్ హిస్టరీ, ఇండియన్ సినిమా, సంగీత మొదలైన కలల విషయాలపై రిసోర్స్ పర్సన్స్ అనురాగ దేశ్పాండే, జి కౌటిల్య అసిస్టెంట్ కోఆర్డినేటర్స్ మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఇండియా, ప్రొ.కోరాడ సూర్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమానికి సంయోజకులుగా ప్రొఫెసర్ ప్రొఫెసర్ శివరాంబట్, అడిషనల్ కోఆర్డినేటర్స్ డా. రాజేష్ మీనా, డాక్టర్ సోమనాథ్, డా.దిలీప్ మిశ్ర పాల్గొన్నారు.

# అమరనాథ్ రెడ్డి నీ స్థాయి ఏమిటో తెలుసుకోవాలి-కళ్యాణ్ భరత్



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** అమర్నాథరెడ్డి! మీరా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురించి చేసిన వాక్యలకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ ఒక ప్రవేటు సమావేశంలో మాట్లాడుతూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆ రోజుల్లో జనతా పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి ఆ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జగన్మోహన్ రెడ్డి వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఘనత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిదే నని పేర్కొన్నారు. ముందు అమర్నాథ్ రెడ్డి మీరు మీ స్థాయి దయచేసి తెలుసుకోండి ఎప్పటికీ కూడా మీరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్థాయికి చేరుకోలేరు మీలాగా సొంత ప్రయోజనాలు సొంత లబ్ది కోసం మంత్రి పదవి కోసం పార్టీ మారలేదు, కేవలం అభివృద్ధి కోసమే నేను పార్టీ మారానన్నావు ఏం చేసావని ఇప్పుడు బేరాలు పలుకుతున్న అమర్నాథరెడ్డి మాట్లాడితే మీరు రాష్ట్ర ముఖ్యమంత్రి గురించి మంత్రి పెద్దిరెడ్డి గురించి మాట్లాడతావా మీకు ఆ స్థాయి ఉందా నని ప్రశ్నించారు. 2019లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,మిథున్ రెడ్డి,పెద్దిరెడ్డి అండదండలతో,పలమనేరు ప్రజల ఆశీర్వదంతో సాధారణ పౌరుడు ఐన వెంకటే గౌడ దాదాపు 32 వేల మెజారిటీతో నీపై ఎమ్మెల్యేగా గెలిచాడు. అది పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్థాయి మరల 2024లో కూడా మా స్థాయి ఏందో నీకు తెలియజేస్తాం కొద్దిగా ఓపిగ్గా ఉండు అసలు ప్రజల్లో కి నువ్వు వచ్చి ఓట్లు ఎలా అడగాలనుకుంటున్నావు ప్రజలకు ఏం చేసావని ఓట్లు అడుగుతావు మాలాగా మీకు మంచి జరిగింటేనే మాకు ఓట్లు వేయండి లేదా వెయ్యకండి అని అడిగే ధైర్యం నీకుందా. 2014లో మా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మిథున్ రెడ్డి అండతో టికెట్ తీసుకొని గెలిచి తర్వాత పార్టీ ఫిరాయించి మంత్రి పదవి పొందిన విషయం మరిచిపోయావా. అమరనాథ్ రెడ్డి మీరు గంగ్రాజుపల్లి వద్ద ఉన్న ఏపీ ఐఐసి లో ఏదో గ్రానైట్ కంపెనీ పెడుతున్నానని నాలుగు ఎకరాల భూమి కోసం అప్లై చేసుకుని చంద్రబాబుని అడుక్కొని భూమి తీసుకొని తర్వాత ఏదో టెంపరరీగా రేకులు షెడ్డు వేసి చుట్టూ ఇనుప కంచ వేసి నీ ఆధీనంలో పెట్టుకున్నావు ఇదేనా మీరు ఉపాధి కల్పించడం అంటే, తర్వాత మీకు సంబంధించి అక్కడ 170 ఎకరాల భూమి లేదంటావా అక్కడున్న రైతులను మోసగించి తక్కువ రూపాయలకే ఆ భూములను నువ్వు కొంటే తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అది ఏపీఐఐసీకి కావాలని ల్యాండ్ అక్విజేషన్ చేస్తే దానిమీద మీ అనుచరుల ద్వారా కేసు వేపించి తరువాత నువ్వు 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్‌పై ఫ్యాన్ గుర్తుపై గెలిచి నీ సొంత లబ్ధి కోసం పార్టీ ఫిరాయించి మంత్రి పదవి చేపట్టలేదా ఇండస్ట్రియల్ మంత్రిగా నువ్వు ఉన్నప్పుడు ఆ కేసు కొట్టించుకోలేదా, ఆ ల్యాండ్‌కు సంబంధించి కంపోజిషన్ తీసుకోలేదా? నువ్వా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురించి మాట్లాడేది మాట్లాడితే నేను ఎమ్మెల్యే గానే వచ్చాను ఎమ్మెల్యే గానే వెళ్లాను అని ఒకటే పాట పాడుతున్నావ్ దానికన్నా మనిషిగా వచ్చాను మనిషిగా వెళ్లాను అను ఉంటే బాగుండేది ఒక బస్సులో టికెట్ కొని నేను ఈ బస్సులో ఎక్కను మరొక బస్సులో ఈ టికెట్‌తో ఎక్కుతానంటే కండక్టర్ ఈడ్చి బయట పడేస్తాడు ఇంత చిన్న లాజిక్ ఎట్లా మర్చిపోయావు అమరనాథ్ రెడ్డి అని అన్నారు. ఇకనైనా నీ స్థాయి తెలుసుకొని మాట్లాడాలని సూచించారు.

# ఎలక్ట్రోరల్ బాండ్లు బహిర్గతం చేయండి- సీపీఎం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలకు ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో వచ్చిన విరాళాలను వెంటనే బహిర్గతం చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సుప్రీం ఆదేశాలను వెంటనే అమలు చేస్తూ ఎలక్ట్రోల్ బాండ్ల వివరాలను వెల్లడించాలని కోరుతూ స్థానిక ఎస్బీఐ మెయిన్ బ్యాంకు ముందు సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గంధం మణి మాట్లాడుతూ బిజెపి దగ్గర లక్షల కోట్లు డబ్బులు ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో పోగుపడి ఉన్నాయనీ, రేపు మరలా ఎన్నికల్లో డబ్బులు వెదజల్లే గెలిచేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ దేశ అత్యున్నత స్థాయి కలిగిన సుప్రీంకోర్టు ఎలక్ట్రోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమనీ, వాటిని రద్దు చేయాలనీ, వివరాలు ఇవ్వాలని ఎస్బిఐకి ఆదేశాలు ఇస్తే నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. వాటిని బయట పెట్టడానికి నిమిషాల సమయం మాత్రమే పడుతుందనీ ఈ ప్రాసెసింగ్ కు 116 రోజుల సమయం కావాలని ఎస్బిఐ అడగడం అంటే అది మోడీ కుట్రలో భాగమే అని ఆరోపించారు. పెనగడం గురవయ్య, కుమార్, వెలివేంద్రం, సంక్రాంతి వెంకటయ్య, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురము, తాడిపత్రిలో శంఖారావం సభల దృశ్యమాలిక



# అట్టహాసంగా ప్రారంభమైన 11వ రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ మనక్ ప్రదర్శనలు

**ప్రతి విద్యార్థి సైన్స్,మాథ్స్ పై పట్టుసాధిస్తే శాస్త్రవేత్త అవ్వాల్సిందే....జిల్లా విద్యాధికారి దేవరాజు**

**ఈ పాటికే జాతీయ స్థాయిలో పేరు నిలుపుకున్న చిత్తూరు జిల్లా ప్రదర్శనలు....మదర్ థెరిస్సా కళాశాలలో మనక్ రాష్ట్ర స్థాయి ప్రదర్శనలు నేడు,రేపూ**









**పలమనేరు,గంగవరం , మేజర్ న్యూస్.** స్థానిక మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం 11వ రాష్ట్ర స్థాయి మనక్ వైజ్ఞానిక సైన్స్ ప్రదర్శనలు మొదటి రోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశంలో ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వైజ్ఞానికప్రదర్శనలు, సైన్సు సెమినార్ల నిర్వహణలో ముందంజలో ఉన్నదన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా చిత్తూరు జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులుజాతీయస్థాయిలో ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలియజేసారు.జిల్లా విద్యాశాఖాధికారి సీ.దేవరాజు మాట్లాడుతూచీకటి నుండి వెలుగులోనికి దారి చూపేది విజ్ఞాన శాస్త్రమే, మరియువిద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే నని తెలిపారు.చిత్తూరు డీవైఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ....డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయసాధన కనుగుణంగా విద్యార్థులను శాస్త్రీయ పరిశోధనల వైపుమొగ్గుచూపేలా ప్రతి ఉపాధ్యాయుడూ విద్యార్థులను ప్రోత్సహించాలనిపిలుపునిచ్చారు.అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలలో మన దైనందిన జీవితం లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం కనుగొనే విధంగా ప్రయోగాలు ఉండాలన్నారు.ఆ దిశగా ప్రయోగాలు చేయాలని కోరారు. భావి శాస్త్రవేత్తలనుతయారు చేయడానికి ఇన్స్పైర్ మనక్ ఒక మంచి వేదిక అని,విద్యార్థుల మెదడుకు పదును పెట్టేలా ప్రదర్శనలు ఉండాలని కోరారు. జిల్లా సైన్సు అధికారి ఆర్.వి. రమణ మాట్లాడుతూఆరు మంది సభ్యులు గల మూడు జ్యూరీ కమిటీలు, ఎన్. ఐ.ఎఫ్,న్యూ ఢిల్లీ నుండివచ్చిన ముగ్గురు పరిశీలకులు జడ్జిమెంటును నిర్వహిస్తున్నారన్నారు. కనుకవిద్యార్థులు, జడ్జిలు అడిగిన ప్రశ్నలకు స్పష్టంగా, ధైర్యంగా సమాధానాలుచెప్తూ వారి యొక్క ఎగ్జిబిట్ గురించి జడ్జిలకు వివరించవలసిందిగాకోరారు.ఇంకనూ ప్రసంగించిన వారిలో ఢిల్లీ నుండి విచ్చేసిన రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ మహిమ,ఎస్సీఆర్టీ ప్రొఫెసర్ డాక్టర్ శారదాదేవి తదితరులు వున్నారు.అనంతరం విద్యార్థులకు కేటాయించిన గదులలో వారి యొక్కఎగ్జిబిట్లను ప్రదర్శించారు.అతిథులకు అలసట లేకుండా తేనీరు అందించడంతో పాటు ఫుడ్ కమిటీ సభ్యుల సహకారంతో వచ్చిన వారందరికీ రుచికరమైన భోజనం త్రాగునీరు అందించారు .ఎం. ఈ.ఓ, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ మిలన్ ప్లాంట్ సచివాలయాలు ప్రారంభించిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు పంచాయతీ లో సర్పంచ్ వరదమ్మ మెదవాడ సర్పంచ్ ఉమామహేశ్వరి, కటిక పల్లి సర్పంచ్ మార్కొండయ్య ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 7 లక్షల రూపాయలతో వాటర్ మిరనరల్ ప్లాంట్, 12 లక్షల రూపాయలతో నీళ్ల ట్యాంకు ,40 లక్షల రూపాయలతో సచివాలయ భవనాలను మరియు కటికపల్లి పంచాయతీలో నూతన సిసి రోడ్డు డ్రైనేజీలను డిప్యూటీ సీఎం నారాయణస్వామి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి పాల్గొని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తూ నిరంతరం ప్రజాసేవ అని శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి మనమందరం ఆదరించి ముఖ్యమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతో నా కుమార్తె అయిన కృపా లక్ష్మిని ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు నన్ను ఆదరించినట్టే నా కుమార్తె కృపాలక్ష్మిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మనీ ఎంపీపీ సరిత జనార్ధన్, జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, సర్పంచ్ సంఘం అధ్యక్షులు దిలీప్ రెడ్డి, నాయకులు కుప్పయ్య ,బాబు ,మణి, ఉమాపతి, హరి ప్రసాద్ రెడ్డి, విజయ్ బాబు డివి డిల్లయ్య నాయకులు కార్యకర్తలు, సచివాల సిబ్బంది ,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గ్యాస్ కనెక్షన్ పంపిణీ

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్.** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకం ద్వారా పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు మండల అధ్యక్షులు వేలూరు పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగింది.వరదయ్యపాలెం మండలంలోని శ్రీ లక్ష్మీ భారత్ గ్యాస్ ఏజెన్సీ నందు 30 మందికి ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చాసెల్ కో కన్వీనర్ టి సిదలయ్య, రాష్ట్ర మహిళా మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి పి సుబ్బ రత్నమ్మ, జిల్లా యువ మోర్చా కార్యదర్శి కే ఢిల్లీ ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి వి సూర్యనారాయణ,మండల ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కే మునస్వామి, మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎం రాంబాబు, కార్యదర్శి ఎం జయంత్ కుమార్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అంతర్జాతీయ సదస్సు ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...** శ్రీపద్మావతి మహిళా విశ్వావిదాయల్యం లో డిఎస్టీ - క్యూరి-ఏఐ సెంటర్ తరుపున "ఇన్నోవాషన్స్ ఇన్ అడ్వాన్స్డ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ ఆగమెంటెడ్ రియాలిటీ" అనే అంశం పై అంతర్జాతీయ సదస్సు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎపిఎస్సిహెచ్ఈ చైర్మన్ ఆచార్య కె. హేమచంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నోవాషన్స్ ఇన్ ఏఐ గురించి వివరించారు. ఏ.పి లో ఏఐ సెంటర్ విస్తరించిన మొదటి యూనివర్సిటీ మహిళ యూనివర్సిటీ అని పొగిడారు. ఏఐ ఎక్కువ వాడకం లోకి రావటం వలన ఉన్న ఉద్యోగ అవకాశాలు తగ్గుతాయి కొత్త ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయి. భవిష్యత్తులో విద్యార్థులు ఎదురుకునే ఇలాంటి సమస్యలను గుర్తుపెట్టుకుని వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ప్రస్తుత ఇనోవాటివ్ ఏఐ కాన్సెప్ట్ మీద డిఎస్టీ - క్యూరి-ఏఐ సెంటర్ వారు అంతర్జాతీయ సదస్సు నిర్వహిచడం ప్రశంసనీయం అన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఆచార్య డి. భారతి దీనికి అధ్యక్షత వహించారు. వారు ఇన్నోవేటివ్ ఏఐ మీద ప్రసంగిస్తు ఇలాటి సదస్సు వల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు వారి ఆలోచనలను షేర్ చేసుకోవడానికి ఈ సదస్సు ఉపయోగ పడుతుందన్నారు. ఎపిఎస్సిహెచ్ఈ వైస్ చైర్ పర్సన్ ఆచార్య పి. ఉమామహేశ్వరి దేవి మరియు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజని గౌరవ అతిథులుగా వ్యవహారించారు. ఎపిఎస్సిహెచ్ఈ వైస్ చైర్ పర్సన్ ఆచార్య పి. ఉమామహేశ్వరి దేవి ఇంపాక్ట్ అఫ్ ఏఐ ఇన్ ఎడ్యుకేషన్ సిస్టమ్ అండ్ హెల్తకేర్ గురించి విశ్లేషించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజని ఏఐ అండ్ ఏ ఆర్ అనుసందించి ఎలా ఇన్నోవేటివ్ అప్లికేషన్ తయారు చేయవచో సవివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎస్టీ - క్యూరి - ఏ ఐ సెంటర్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్. జ్యోతి, డాక్టర్ రత్నగిరి పోలవరపు, ప్రొఫెసర్ ఆచార్య అలోక్ పాండే, డాక్టర్ హసీయా కరీమా బింటీ, కన్వీనర్ లు ఆచార్య ఆర్. ఉష, డా. పి. భార్గవి, వర్సిటీ డీన్స్, డైరెక్టర్స్, అధ్యాపకులు, పరిశోధక, విద్యార్థినులు పాల్గొన్నారు.



## బీసీలను దగా చేస్తున్న టిడిపి

**బీసీల అణచివేతకు పాల్పడుతున్న నాని**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** బీసీల అభ్యున్నతి లక్ష్యంగా ఎన్టీ ఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ లో నేటి నాయకులు కారణంగా బీసీలు దగా పడుతున్నారని, టిడిపి గాండ్ల మాజీ డైరెక్టర్ రుద్ర గోపి ఆరోపించారు. పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి బీసీలు అండగా నిలిచి ఆదరిస్తున్నారన్నారు. అయితే ఆ పార్టీ అధిష్టానం అధికార కుట్ర నేపథ్యంలో సాగిస్తున్న పొత్తులు కారణంగా బీసీలకు రాజకీయ సీట్లు కేటాయించకుండా పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. చిత్తూరు, కడప, నెల్లూరు, తిరుపతి వంటి ప్రాంతాలలో బీసీలకు అసలు సీట్లు ఊసే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన టిడిపి నేతలు బీసీలకు సీట్లు కేటాయించడంలో మొండివైకిరి చూపడం దుర్మార్గమన్నారు. చంద్రగిరి నియోజక వర్గంలో లక్ష ముప్పై వేల ఓట్లు ఉన్న బీసీలకు సీట్లు లేకపోవడం దారుణమన్నారు. టి డిపిలో చెప్పేదొకటి చేసేదొకటిగా నిరంతరం సాగుతుందన్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటూ చిన్నచూపు చూస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రగిరి నియోజకవర్గంలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు సీటు ఇవ్వాలని కోరుతూ యువ నాయకుడైన బడి సుధ యాదవ్ కు టికెట్ ఇవ్వాలని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగిందన్నారు. దీన్ని చూసి సహించలేని పులివర్తి నాని రేయ్ స్కూటర్లో వెళతా ఉంటావు నీ వెనకే టిప్పర్ వచ్చి కొడుతుంది.. కనిపించకుండా పోతావ్ అని హెచ్చరించడం బీసీలు అంటే టిడిపి నేతలకు ఓర్వలేనితనానికి నిదర్శనం అన్నారు. అంతేకాక తన అనుచరులతో దుర్భసలాడుతూ పాపేస్తాంరా అంటూ బెదిరించడం అన్యాయమన్నారు. జిల్లాలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఏర్పాటుచేసిన టిడిపి కమిటీల్లో సైతం బీసీలకు స్థానం లేకుండా ఓసిలే సర్దుకోవడం నిదర్శనం అన్నారు. టిడిపి పార్టీ కోసం పులివర్తి నాని గెలుపు కోసం టిడిపిలో ఉంటూ తన ఆస్తి సర్వస్వం కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక తన ఇంటిని సైతం కబ్జా చేయించి వీధులు పాలు చేశారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో బీసీలను పూర్తిగా ఎంపీటీసీ సర్పంచులను సైతం అమ్ముకున్న వ్యక్తి పులివర్తి నాని అని విమర్శించారు. ఇప్పటికైనా చంద్రబాబు, లోకేష్ ఆలోచించి అత్యధిక శాతం బీసీలు ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో బీసీలకు సీటు కేటాయించి గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నైనా బీసీ అభ్యర్థిని పోటీలో నిలపడం ఖాయమని స్పష్టం చేశారు.

## టిడిపి నగర బీసీ కమిటీ ఏర్పాటు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు తిరుపతి నగర బీసీ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ మేరకు సోమవారం తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ నివాసంలో నగర బీసీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. టిడిపి నగర బీసీ కమిటీ అధ్యక్షులుగా మేడికుర్తి విశ్వనాథంతో పాటు ముగ్గురు ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శి వై.కుమార్, ఐదుగురు ఆర్గనైజేషన్ సెక్రటరీలుగా, ఐదుగురు సెక్రెటరీగా, ఇద్దరు అధికార ప్రతినిధులుగా, ఒక సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు వట్టికుంట శంకర్నారాయణ, నైనర్ మహేష్ యాదవ్, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, దంపూరు భాస్కర్ యాదవ్, ఊట్ల సురేంద్ర నాయుడు, రుద్రకోటి సదాశివం, జగన్నాథం, అశోక్, చాణిక్య ప్రతాప్, కరాటే చంద్ర, జిల్లా నగర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

